




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad


RNI NO. TELTEL/2012/44706

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


# స్థానిక పోరుకు సైరన్

## తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్

- తొలుత మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు
- రెండు దశల్లో అక్టోబర్ 23, 27 తేదీల్లో నిర్వహణ
- నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల కౌంటింగ్
- మూడు దశల్లో జరగనున్న పంచాయతీ ఎన్నికలు
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో 'పల్లె పోరు'
- ఏ రోజుకు ఆ రోజే వెలువడనున్న పంచాయతీ ఎన్నికల ఫలితాలు
- అక్టోబర్ 9న మొదలై నవంబర్ 11న ముగియనున్న స్థానిక ఎన్నికల ప్రక్రియ



## షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణికుముదిని సోమవారం విడుదల చేశారు. తొలుత మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సమరం మొత్తం ఐదు దశల్లో జరగనుంది. మండల, జిల్లా పరిషత్‌ల తొలి విడత ఎన్నికలు అక్టోబర్ 23న, రెండో విడత అదే నెల 27న జరగనున్నాయి. గ్రామ పంచాయతీల మొదటి దశ ఎన్నికలు అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో దశ ఎన్నికలు అదే నెల 8న జరగనున్నాయి. మొత్తం మీద అక్టోబర్ 9న మొదటి దశ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీతో మొదలయ్యే స్థానిక ఎన్నికల ప్రక్రియ, నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫలితాల వెల్లడితో ముగియనుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల ఓట్ల కౌంటింగ్ (రెండు దఫాలకు) నవంబర్ 11న నిర్వహిస్తారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు ఏ రోజుకు ఆ రోజు సాయంత్రమే చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో (హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి - మిగతా 2లో



## కరూర్ తొక్కిసలాటలో 41కి చేరిన మరణాలు

- మరికొకరి పరిస్థితి విషమం
- విజయ్ ఆలస్యంగా రావడం వల్లేనని ఎఫ్ఐఆర్
- ఘటనపై హైకోర్టుకు తమిళ నటుడు విజయ్
- విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడిన రాహుల్‌గాంధీ

3



## ఆ పాపం విజయ్‌దే!

- జనాన్ని పోగేయడానికే కరూర్‌కు ఆలస్యంగా వచ్చారు
- అనుమతి లేకుండా రోడ్‌షో చేశారు
- విద్యుత్ సరఫరానూ ఆపేయమన్నారు
- కరూర్ ఘోరంపై పోలీసుల ఎఫ్ఐఆర్
- 41కి చేరిన తొక్కిసలాట మృతుల సంఖ్య



## జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన పొదుపు

- ఒక్కో కుటుంబానికి ఏటా రూ.20వేలు ఆదా: ప్రధాని మోదీ
- ఈ సంస్కరణలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ముఖ్యంగా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రచారం చేయాలి

3

## బదిలీలు, ప్రమోషన్లపై నిషేధం

### బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు.. రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడి

హైదరాబాద్

స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో.. ఈ ఎన్నికల నిర్వహణలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ముడిపడి ఉన్న అధికారులందరి బదిలీలు, పోస్టింగ్‌లపై పూర్తి నిషేధం విధించినట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తెలిపింది. ఈ ఎన్నికలను బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహిస్తున్నట్టు ఎస్ఈసీ తెలిపింది. గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి బ్యాలెట్ బాక్స్‌లను రప్పించినట్లు వెల్లడించింది. ఎన్నికల సమయంలో లౌడ్‌స్పీకర్ల వినియోగం, ఊరేగింపులు, - మిగతా 2లో



## అదనంగా 23,973 పదవులు!

- బీసీలకు 42% కోటా బొనాంజా
- అన్ని స్థాయిల్లో కలిపి మొత్తం 55 వేలకు పైగా స్థానిక పదవులు
- గతంలో కంటే 2,422 సర్పంచ్ పదవులు పెరిగే అవకాశం

2

## అలైన్‌మెంట్ మార్చండి.. పరిహారం పెంచండి

- చౌటుప్పల్, సంగారెడ్డి శివారు ప్రాంతాల ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల డిమాండ్
- ఉత్తర భాగం రోడ్డు నిర్మాణ టెండర్లు ఖరారయ్యే వేళ ఆందోళన బాట
- ప్రభుత్వం పరిహారం పెంచుతుందని నచ్చజెప్పుతున్న స్థానిక కాంగ్రెస్ నేతలు
- వచ్చే నెలలో పరిహారం చెల్లించి భూములు స్వాధీనం చేసుకోనున్న ఎన్‌హెచ్ఏఐ




హైదరాబాద్

రీజనల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం నిర్మాణానికి టెండర్లు ఖరారు కానున్న నేపథ్యంలో అలైన్‌మెంట్ మార్చడంతోపాటు భూ పరిహారం పెంచాలంటూ నిర్వాసితులు ఆందోళన బాట పడుతున్నారు. ముఖ్యంగా చౌటుప్పల్%-%సంగారెడ్డి శివారు ప్రాంతాల్లో సమస్య నివురుగప్పిన నిప్పులా ఉంది. చౌటుప్పల్‌కు కనీసం 50 కి.మీ. ఆవల ఆర్ఆర్ఆర్ ఉంటుందని తొలుత చెప్పి చివరకు పట్టణానికి 25 కి.మీ. దూరంలోనే అలైన్‌మెంట్ ఖరారవడం వెనుక ఓ బడా పరిశ్రమను కాపాడే ఉద్దేశం దాగి ఉందని నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. ముందుగా అనుకున్న అలైన్‌మెంట్ ప్రకారం ఆ పరిశ్రమ ఆర్ఆర్ఆర్ - మిగతా 2లో

## ఆల్మట్టిపై సుప్రీంలో పోరాటం

- రాష్ట్ర వాటాల విషయంలో రాజీపడం: మంత్రి ఉత్తమ్
- స్థానిక ఎన్నికల తర్వాత నీటి వినియోగ సంఘాల ఏర్పాటు
- మంత్రివర్గ సమావేశంలో తీర్మానించిన వెంటనే ఎస్ఎల్‌బీసీ సొరంగం నిర్మాణ పనులు పునరుద్ధరించాలని



హైదరాబాద్

ఎగువ కృష్ణా నదిపై కర్ణాటకలో నిర్మించిన ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో బలంగా పోరాడాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర వాటాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (జనరల్) అంజాద్ హుసేన్, సలహాదారులు ఆదిత్యనాథ్ దాస్‌తో మంత్రి సోమవారం జలసౌధలో సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం కోసం ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు సవరణ డీపీఆర్ రూపకల్పనను వేగిరం చేయాలన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీర్మానించిన వెంటనే - మిగతా 2లో

# పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకానికి ఎంపిక అయిన జనగాం జిల్లా వ్యవసాయ ఉత్పాదకత పెంపు

**పంటల వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ప్రోత్సహం**
**నీటిపారుదల మౌలిక సదుపాయాల మెరుగు**
**ుస్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు ఎక్కువ ప్రాధాన్యత**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) సెప్టెంబర్29** ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం వ్యవసాయ రంగం లో ఒక చారిత్రాత్మక మార్పు తెచ్చే పథకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, మెరుగైన నీటిపారుదల, రుణాల సులభతరం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పి యం ధాన్య కృషి యోజన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 100 జిల్లాలను గుర్తించగా.. ఇందులో తెలంగాణ నుంచి ఎంపిక అయిన 4 జిల్లాల్లో జనగామ జిల్లా కూడా ఉందన్నారు ఎంపిక అయిన నాలుగు జిల్లాలకు రూ.960 కోట్ల వార్షిక వ్యయంతో ఆరేళ్లపాటు ఈ పథకం అమలు అవుతుందని.. తద్వారా...వ్యవసాయ ఉత్పాదకత , పంటల మార్పిడి, నీటిపారుదల, నిల్వ, ఉత్పత్తుల విలువ పెంచేవిధంగా ప్రాసెసింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల వ్యవసాయ రంగం లో ఒక చారిత్రాత్మక మార్పు వస్తుందన్నారు పథకం ప్రధాన లక్ష్యాలు వ్యవసాయ ప్రోత్సహించడం. సుస్థిర వ్యవసాయ పద్ధతులను విస్తరించడం. పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం నిల్వ సదుపాయాలను బలోపేతం చేయడం. మైక్రో ఇరిగేషన్ వంటి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం. తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను సులభతరం చేయడం. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన అమలు విధానం జిల్లాల్లో ఉత్పాదకత, మౌలిక సదుపాయాలు రైతులు ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్ ప్రకటించింది. 36 కేంద్ర, రాష్ట్ర పథకాల సమన్వయం ఈ పథకం కింద 11 మంత్రిత్వ శాఖలు, విభాగాల కింద అమలులో ఉన్న 36 పథకాలను ఏకీకృతంగా సమన్వయం చేస్తారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి. మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్, మిషన్ ఆన్ డి హెచ్ ఏ ఎన్ -డి హెచ్ ఏ ఏ ఎన్ వై ఏ అయిల్సీడ్స్, ఆయిల్ పామ్, హార్టికల్చర్ మిషన్, కృషి యోజన ఉన్నాయి. జిల్లా స్థాయి కమిటీలు, రాష్ట్ర స్థాయి స్టీరింగ్ గ్రూపులు, జాతీయ స్థాయి పర్యవేక్షణ సంస్థలతో ఈ పథకం మూడు అంచెల ద్వారా అమలు అవుతుంది జిల్లా స్థాయిలో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన "జిల్లా ధన్-ధాన్య కృషి సమితి ఏర్పాటవుతుంది. ఈకమిటీ జిల్లా స్థాయి వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రణాళికను సిద్ధం చేసి, అమలును పర్యవేక్షిస్తుంది. జిల్లాస్థాయిలో బేస్ లైన్ సర్వే నిర్వహించి ఉత్పాదకత లోపాలు, నీటి వనరులు, మార్కెట్ మౌలిక సదుపాయాలు, కోల్డ్ స్టోరేజ్, రుణాల పరిస్థితి మొదలైన అంశాలను విశ్లేషణ చేసి వాటి ఆధారంగా 5 సంవత్సరాల ఫలితాల ఆధారిత కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తారు క్షేత్రస్థాయి పర్యవేక్షణను బలోపేతం చేయడానికి, ప్రతి జిల్లాకు కేంద్ర నోడల్ అధికారులను నియమిస్తారు వారు క్రమం తప్పకుండా క్షేత్ర సందర్శనలు నిర్వహించడం , పురోగతిని



పర్యవేక్షించడం, స్థానిక బృందాలతో సమన్వయం చేసుకోవడం జరుగుతుంది. ఈ పథకం పంటల వ్యవసాయం మాత్రమే కాకుండా పండ్లు,మత్స్య సంపద, తేనెటీగల పెంపకం, పశుసంవర్ధకం, వ్యవసాయ అటవీ రంగాలపై దృష్టి పెడుతుంది. స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్ని పెంచడం ద్వారా...ఈ పథకం గ్రామీణ పరివర్తనలో విశేషమైన మార్పు రానుంది అన్ని కన్వర్జింగ్ పథకాల సమన్వయ అమలుకు మార్గనిర్దేశం చేస్తూ...ప్రతి ధన్-ధాన్య జిల్లా పురోగతిని కేంద్ర పర్యవేక్షణ డాష్‌బోర్డ్‌లో 117 కీలక పనితీరు సూచికలు (కేపీఐ లు) ఉపయోగించి ట్రాక్ చేస్తారని , పనితీరును అంచనా వేయడానికి, అంతరాలను హైలైట్ చేయడానికి జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి నెలవారీగా సమీక్షిస్తారన్నారు ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన వ్యవసాయంలో అత్యంత నిరంతర నిర్మాణాత్మక సవాళ్లను పరిష్కరిస్తూ...... ఉత్పాదకతను పెంచడానికి, స్థిరమైన మెరుగుపరచడానికి రూపొందించిన సమగ్ర వ్యవసాయ కార్యక్రమం అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు

## ఉత్తర దక్షిణ భారత దేశ ముఖ ద్వారం ( గొలుసుల దర్వాజా) మరియు మైసమ్మ దేవాలయం ను పునర్నిర్మించాలి


– సంకల్ప్ సొసైటీ విన్నపం.లి



**(అక్షర రేఖ )29) నిర్మల్** నిర్మల్ జిల్లా: నిర్మల్ జిల్లాను పర్యాటకంగా ప్రథమ స్థానంలో నిలుపుతున్నందుకు చెస్తున్న మీ కృషి అభినందనీయమని శ్రీ సంకల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్థానిక మార్కెట్ దగ్గరలోగల రాంజీగోండు, కొమరం భీమ్ విగ్రహాల దగ్గర, గార్డెనింగ్, వారి జీవిత చరిత్ర లను తెలిపేవిదంగా భావితరాలకు తెలియ వస్తున్నందుకు సంతోషం, అలాగే ధర్మసాగర్ చెరువు దగ్గర సేదతీరేందుకు లేక్ వ్యూ స్థలంను కొత్త హంగులతో తయారు చేస్తున్నందుకు ఎంతో సంతోషకరమైన విషయమని సంకల్ప్ సొసైటీ గౌరవ అధ్యక్షులు కిషోర్ అన్నారు. అలాగే స్థానికంగా ఉన్న గొలుసుల దర్వాజాను పునర్మించగలరని మీ ద్వారా కోరుతున్నామని తెలియజేసారు. ఇది దర్వాజా ఒక్కప్పుడు రాజుల కాలం నుండి 2003 సం౹౹ వరకు ఈ మార్గ0గుడానే రాక పోకలు కోన సాగేవి, ఇప్పుడు కూడా కోనసాగుతున్నాయి, ఈ మార్గం ఉత్తర, దక్షిణ భారత దేశాలకు ముఖ ద్వారం గా ఉండేవి, ఇక్కడ సాయంత్రం 6 గుటలకు ద్వారం మూసి వేసి రాకపోకలు ఆపేవారని కిషోర్ అన్నారు. కానీ దీనిని 2003 సంవత్సరం ఫిబ్రవరి లో శాఖవారు రోడ్డు వెడల్పులో భాగంగా ఒక గొలును నిర్మాణను తోలగించినారు. మరియు అందు బయటపడిన మైసమ్మ, విగ్రహం ప్రక్కన పెట్టినారని. ఇప్పటికే ఇక్కడ నుంచి తొలగించిన ఆ గొలుసును ఆనాడు కరీంనగర్ పురావస్తుశాఖ కి అప్పగించారు.కావున మాయందు దయ తలంచి నిర్మల్ ప్రజల చిరకాల కాంక్ష గొలుసుల దర్వాజాను మరియు మీ ద్వారా కోరుతున్నామని మైసమ్మ ఆలయం ను పునర్మిరించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప్ సొసైటీ సభ్యులు వినోద్ శ్రీధర్ మిగితా సభ్యులు పాల్గొనడం జరిగినది.

## ఈరోజు బంగల్ పేట్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం దసరా నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

మన జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ గారు



**(అక్షర రేఖ) 29 (నిర్మల్ )** దసరా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ లు, ఆంజనేయ గణేష్ మండలి బంగల్ పేట్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం



**రాయికల్ మండలం, సింగర్రావుపేట్ గ్రామం సెప్టెంబర్ 29 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం సింగరావుపేట గ్రామంలో శ్రీ నవదుర్గ సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం రోజున దుర్గాదేవి నవరాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఆడపడుచుల చేత కుంకుమ పూజ కార్యక్రమం



నిర్వహించడం జరిగింది ఇందులో పెద్ద ఎత్తున మహిళలు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూల నక్షత్రం పర్వదినం సందర్భంగా బాసర సరస్వతి అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు దర్శించుకున్నారు.

**అక్షర రేఖ సెప్టెంబర్ 29, 2025-నిర్మల్:-** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో సోమవారం జరిగిన మూల నక్షత్రం ప్రత్యేక దర్శనానికి జిల్లా కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మూల నక్షత్రం పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి రానున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ స్వయంగా ఆలయ




ప్రాంగణంలో పరిశీలించి, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల,సెప్టెంబర్ 29,అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకలు సోమవారం రోజున వాడ వాడల ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని తులసినగర్ వాణి నగర్ విద్యానగర్ పోచమ్మవాడ పురానిపేట జంబిగద్దె అశోక్ నగర్ బ్రాహ్మణ వీధి కృష్ణనగర్ తదితర ప్రాంతాలలో మహిళలు బతుకమ్మలతో ఆటపాటలు డిజె సౌండ్లతో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ అంటే మన గౌరమ్మ, మన ఇంటి ఆడబిడ్డ, మన ఇలవేల్పు, తీరొక్క పూలతో మనసంతా పూల పరిమళమై పరుచుకున్న ఆడపడుచుల ఆత్మీయత ఈ బతుకమ్మ. బతుకునిచ్చే అమ్మ, మనందరిని బతికించే అమ్మ మన బతుకమ్మ. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకల ముగింపు రోజు సద్దుల బతుకమ్మ. ప్రపంచంలో ఏ దేవుణ్ణి అయినా పువ్వులతో పూజిస్తారు. కానీ ఆ పువ్వులకే పూజ చేసే గొప్ప సంస్కృతి మన బతుకమ్మ. తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ అని, దేవీదేవతలను అర్చించే



పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియజేస్తుందని ఆడబిడ్డలు అన్నారు. సబ్బండ వర్గాలు సమిష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైందని మహిళలు చెపుతున్నారు. పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో నేడు తెలంగాణ రాష్ట్రం నిండైన బతుకమ్మను తలపిస్తుందని అన్నారు. బతుకమ్మల నిమజ్జన సమయంలో స్వీయ జాగ్రత్తలతో పాటు, ప్రభుత్వ, మార్గదర్శకాలను పాటిస్తూ ఆనందోత్సహాలతో సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని జగన్మాత గౌరీదేవీని జిల్లా ప్రజలు మహిళా మణులు ఈ సందర్భంగా ప్రార్థించారు. అనంతరం పట్టణంలోని గొల్లపల్లి రోడ్డులో గల తాతమ్మ వాగులో మూత చెరువులో చింతకుంట చెరువులో కండ్లపల్లి చెరువులో తదితర ప్రాంతాలలో బతుకమ్మ నిమజ్జనం చేసి మహిళలు శుభాకాంక్షలు తెలుపుకొని పిండి ప్రసాదాలు పంపిణీ చేసుకున్నారు.

## జఫర్గఢ్ ఎస్సై సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన సీపీ




**జనగామ జిల్లా /జఫర్గఢ్) అక్షర రేఖ :సెప్టెంబర్29** ఎస్సై రామ్ చరణ్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషన్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై రామ్ చరణ్ ఫిర్యాదారుల నుండి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పోలీసులు ఉన్నత అధికారులు విచారణ జరిపి సీపీకి నివేదిక అందించారు. నివేదిక ప్రకారం రామ్ చరణ్ సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. కాగా,. మహుబూబాద్ జిల్లా పెద్దవంగర లో పనిచేస్తూన్న సమయంలో ఉప్పరగూడెం గ్రామ సర్పంచ్ భర్తను కొట్టినట్లు ఆరోపణలు రావడంతో గతంలో ఒకసారి రం చరణ్ సస్పెండ్ కు గురయ్యారు. కాగా గతంలో జఫర్ ఘడ్ లో ఇప్పటివరకు పనిచేసిన ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్లు సస్పెండ్ గురి కావడం గమనార్హం..

## నేతాజీ యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం



**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం సెప్టెంబర్ 29 అక్షరరేఖ న్యూస్** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో 36వ శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా అర్చకులు అంగడి భువనేశ్వర్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళల చేత ఓం శ్రీమాత్రే నమః ఓం దుం దుర్గాయై నమః ఓం శాంతాయై నమః ఇలా 108 మంత్రాలు అనిపించి సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు ఒకరికొకరు కలిసి పసుపు బొట్లు పెట్టుకున్నారు వాయనం ఇచ్చుకున్నారు ఈకార్యక్రమంలో మహిళామూర్తులు 90 మంది సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళామూర్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో నేతాజీ యూత్ సభ్యులు భవాని దీక్షపరులు మహిళా మూర్తులు తదితరులు పాల్గొన్నారు

## డిసిపి బదిలీ సందర్భంగా వీడ్కోలు స్వాగతం



**(అక్షర రేఖ) రాజేంద్రనగర్ సెప్టెంబర్ 29 :** రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ గారు బదిలీ పై వెళ్తుండగా, బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి గారు శాలువాతో సన్మానించారు. రాజేంద్రనగర్ బిజెపి నాయకులు అభినందనలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. వినాయక చవితి, దసరా నిమజ్జనాలు సహా అన్ని పండుగలు శాంతియుతంగా జరగడానికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కర్తవ్యాలను సమర్థవంతంగా నిర్వహించిన శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిసిపి యోగేష్ గౌతమ్ గారికి స్వాగతం, శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్నవారు: రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు డి. సత్యనారాయణ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాద విజయ్ కుమార్

## దుర్గాదేవి నిమజ్జనానికి అన్ని ఏర్పాటులను పూర్తి చేయాలి



**అక్షర రేఖ సెప్టెంబర్ 29, 2025-నిర్మల్:-** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. దుర్గాదేవి నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేసే వినాయక సాగర్ చెరువు (బంగల్పేట్ చెరువు) ను కలెక్టర్ పరిశీలించారు. చెరువుగట్టు వెంబడి రక్షణ కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చెప్పారు. మెరుగైన లైటింగ్ తో పాటు, క్రేన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు చెరువులోకి దిగకుండా ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమం పూర్తయిన వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, బంగల్పేట్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు ఘన స్వాగతం పలికారు. మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కు అమ్మవారి ఫోటోను బహుకరించారు. పూజారులు ఆలయ చరిత్రను, విశిష్టతను వివరించారు. దసరా పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సద్దుల బతుకమ్మ సందర్భముగా సందర్భంగా పటిష్టమైన బందోబస్తు చేసిన ఏ సి పి యం రవీందర్ రెడ్డి.


**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 29, సిద్దిపేట ప్రతినిధి.** సద్దుల బతుకమ్మ, సందర్భంగా కోమటి చెరువు, ఎర్ర చెరువు మరియు నర్సాపూర్, చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పోలీసుల సలహాలు సూచనలు పాటించి పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసి బతుకమ్మలు ఆడే ప్రదేశానికి నడుచుకుంటూ వెళ్లాలి ప్రశాంతమైన వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య కుటుంబ సభ్యులతో సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవాలి సిద్దిపేట ఏసీపి యం. రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మాట్లాడుతూ ఈరోజు సద్దులబతుకమ్మ పండుగ సందర్భంగా కోమటి చెరువు, ఎర్ర చెరువు నర్సాపూర్ తదితర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా లైటింగ్ పబ్లిక్ అడ్రస్ ఇన్ సిస్టం తాగునీటి సదుపాయం వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎసిపి 01, ఇన్స్పెక్టర్లు సిఐలు 10, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,22, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు పోలీస్ సిబ్బంది 200 మొత్తం అధికారులు సిబ్బంది 233 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, మరియు ఈవిటీజింగ్ ఎలాంటి ఇతర సంఘటనలు జరగకుండా మఫ్టీలో కూడా పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం 4:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు విక్టరీ టాకీస్ ఎక్స్ రోడ్ నుండి ఎన్సాన్ పల్లి రోడ్ ఎన్సాన్ పల్లి రోడ్ నుండి విక్టరీ టాకీస్ వరకు కార్లు, ఆటోలను అనుమతించడం లేదు పార్కింగ్ ప్రదేశాలు మెదక్ రోడ్, ముస్తాబాద్ ఎక్స్ రోడ్ నుండి వచ్చే వాహనదారులు కార్లు మరియు ఇతర వాహనదారులు బాలా గౌడ్ నగర్ ఫంక్షనల్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీనగర్ కాలనీ భారత్ నగర్ నుండి వచ్చే వాహనదారులు గంగాజల్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలి. ఎన్సాన్పల్లి, మరియు రూరల్ బైపాస్ నుండి వచ్చే వాహనదారులు కోమటి చెరువు గణేష్ నిమజ్జనం జరిగిన ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలి.






## ప్రకటించిన రిజర్వేషన్లు సవరించాలి....

పల్లెటూరు ప్రసాద్



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 29, సిద్దిపేట ప్రతినిధి.** మీరుదొడ్డి: స్థానిక సంస్థల ఎన్నికల్లో మిడిదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో ఊరంతా షెడ్యూల్ కులస్తులు కాగా ప్రభుత్వ అధికారులు, ఎన్నికల కమిషన్ గ్రామస్తును తప్పుతోవ పట్టించడానికి ఎన్నికల రిజర్వేషన్లు జనరల్ మహిళ ప్రకటించడం విడ్డూరమన్నారు. ప్రకటించిన స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు వెంటనే సవరించాలన్నారు .పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 7జనాభా ప్రకారం,సెక్షన్ 9 రిజర్వేషన్ల గురించి చెప్తుందని అన్నారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో ప్రకటించిన జనరల్ మహిళ రిజర్వేషన్ సవరించి ఎస్సీ మహిళగా ప్రకటించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, పంచాయతి రాజ్ ట్రిబ్యునల్ అధికారికి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రకటించిన రిజర్వేషన్ సవరించి నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. రిజర్వేషన్ సవరించకుంటే ఎన్నికను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



**అక్షర రేఖ సెప్టెంబర్ 29, 2025-నిర్మల్:-** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇటీవలి నిర్మల్ జిల్లాకు జల్ సంచాయ్ - జన భాగిధారి కార్యక్రమంలో అవార్డు లభించినందున, అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, మరిన్ని అవార్డులు సాధించి, జిల్లా పేరును దేశవ్యాప్తంగా నిలపాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి, ఎన్నికల నియమామిడి ముగిసి వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కోడ్ ముగియగానే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తామని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. అధికారులంతా ఎన్నికల కోడ్ ను తప్పనిసరి పాటించాలి ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ జిల్లాలో పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 29, అక్షర రేఖ :** శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డు గణేష్ నగర్ లో రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాగూర్ ఆధ్వర్యంలో అదేవీ కర్ణ కటాక్షాలు మనందరి పైన ఉండాలని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోలకాని రాజు, ఆకుల రాజేందర్, మోతే స్వామి, కైలాస్కోటి గణేష్, ఠాకూర్ దేవా, ఠాకూర్ సచిన్, భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గా దేవి శరన్నవరోత్సవాల సందర్భంగా కుంకుమ పూజలు



**రాయికల్ మండలం, కిష్టంపేట గ్రామం సెప్టెంబర్29 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో దుర్గాదేవి శరన్నవరోత్సవాల భాగంగా భవాని సేన ఆధ్వర్యంలో అర్చకులు గురు లింగం వినయ్ సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళామూర్తులందరూ భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన లో పాల్గొని 8వ రోజు సందర్భంగా సరస్వతి దేవి అవతారంలో భక్తులు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవాని దీక్షపరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మహా గౌరీదేవిగా జోగులాంబ దేవి


కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు



**జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 29 (అక్షర రేఖ) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అలంపూర్ పట్టణంలో వెలిసిన జోగులాంబ దేవి ఆలయంలో 8వ రోజు సోమవారం మహా గౌరీ దేవి అలంకారంలో జోగులాంబ దేవి భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా బాలబ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ దేవి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి, స్వామివారికి అర్చన, అభిషేక పూజలు, చండీ హెూమాలు నిర్వహించారు. ప్రతిరోజు జరిగే పూజా కార్యక్రమాల్లో భాగంగా వేద పండితులు సహస్రనామార్చన, నవావరణ అర్చనలు, చండీ హెూమం, అమ్మవారి దర్బారు సేవ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం దర్బార్ సేవ కార్యక్రమంలో అమ్మవారి నవదుర్గ అలంకారములతో కులు పూజ నిర్వహిస్తారు. ఈరోజు కొలువు పూజలో మహా గౌరి దేవి పూజలు అందుకున్నారు. కుమారి పూజ, సుహాసిని పూజ, మహా మంగళహారతి, మంత్రపుష్పములు నిర్వహించారు. అమ్మవారికి సింహ వాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఈవో, ధర్మకర్తలు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి మాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**జగిత్యాల, సెప్టెంబర్29, అక్షరరేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని నూకపెల్లి అర్బన్ గ్రామం సరస్వతి నగర్ లో కోలువై ఉన్న శ్రీ ధ్యాన జ్ఞాణ విజ్ఞాన సరస్వతి మాత ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు చదువుల తల్లి సరస్వతి దేవి జన్మ నక్షత్రం సందర్భంగా చిన్న పిల్లలకు అక్షరాబ్యాసం లు ఘనంగా నిర్వహించారు దసరా నవరాత్రులు మరియు మూల నక్షత్రం సందర్భములో వేద పండితుల చే సరస్వతి హెూమము నిర్వహించారు సరస్వతిహెూమం గురించి పండితులు బ్రహ్మశ్రీ పూరణ బ్రహ్మ శ్రీ తీగుళ్ల విషు శర్మ వివరిస్తూ సరస్వతి హెూమం అనేది జ్ఞానం, మేధస్సు మరియు వాక్చాతుర్యం కొరకు సరస్వతి దేవి ఆశీర్వాదం పొందడానికి చేసే ఒక వైదిక కర్మ అని తెలిపారు ఈ హెూమం చేయడం ద్వారా విద్యార్థులు తమ విద్యా ప్రగతి, జ్ఞాపకశక్తి, సామర్థ్యాలను మెరుగు పరుచు కోవచ్చు, అలాగే వృత్తి జీవితంలో విజయం సాధించవచ్చు ఈ హెూమం చేసుకోవడం వలన నేర్చుకునే శక్తినిపెంపొందించడానికి, అభ్యాసంలో అడ్డంకులను తొలగించడానికి సహాయపడుతుంది అని వివరించారు సరస్వతి హెూమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు వివరిస్తూ విద్యా ప్రగతిలో వుండేదుకు విద్యార్థులు పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడానికి మరియు తమ విద్యా రంగంలో విజయం సాధించడానికి ఈ హెూమం చేస్తారు. జ్ఞాపకశక్తి మరియు తెలివితేటలు తార్కిక నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. వాక్చాతుర్యం మరియు కళలు వాక్శక్తిని పెంచి, ఏకళారూపంలోనైనారాణించడానికి సహాయపడుతుంది. అడ్డంకులను తొలగించడం విద్య, జ్ఞానం పొందడంలో ఉన్న అడ్డంకులను తొలగించి, వ్యక్తిలో జ్ఞాన దాహాన్ని ప్రేరేపిస్తుంది. ఈ హెూమం ఎప్పుడు చేయాలి అంటే సాధారణంగా, సరస్వతి దేవికి అత్యంత పవిత్రమైన తిథి అయిన "పంచమి" రోజున ఈ హెూమం చేయడానికి సిఫార్సు చేస్తారు. సరస్వతి హెూమం ఎందుకు చేయాలి సమాజంలో, ముఖ్యంగా విద్యా రంగంలో ఉన్నవారికి దైవిక ఆశీర్వాదాలు, జ్ఞానం, మరియు జ్ఞానం పొందడానికి ఇది ఒక ప్రభావవంతమైన మార్గం అని పండితులు తెలుపుతున్నారు అలాగే అక్షరాబ్యాస విశిష్టతను పండితులు వివరిస్తూ ప్రారంభించే సాంప్రదాయక ఆచారం, ఇది సాధారణంగా వసంత పంచమి నాడు లేదా దసరా పండుగ వంటి పవిత్రమైన రోజున జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో, పిల్లల తల్లిదండ్రులు లేదా పూజారి బియ్యంతో నిండిన ప్లేట్ మీద లేదా స్లేట్ మీద అక్షరాలు "ఓం" లేదా పిల్లల పేరును రాయించి, విద్యకు నాంది పలుకుతారు. అక్షరాభ్యాసం ఎప్పుడు చేస్తారు వసంత పంచమి లేదా మంచి రోజులలో మూల నక్షత్రం రోజునఈ పవిత్రమైన రోజున అక్షరాభ్యాసం చేయడం ఒక సంప్రదాయం దసరా నవరాత్రుల సమయం లోకూడాఅక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహిస్తారు సరస్వతి ఆలయంలో మూల నక్షత్రం రోజున అక్షరాభ్యాసాలు చేస్తారు. అక్షరాభ్యాసం చేసే విధానం ఏమిటి పవిత్రత ఎలా చేయాలి బియ్యం గింజలతో నిండిన ప్లేట్ లేదా స్లేట్ను సిద్ధం చేస్తారు బియ్యం మీద "ఓం" లేదా పిల్లల పేరుతో అక్షరాలు రాస్తారు.పూజారి లేదా పెద్దల సహాయంతో పిల్లలు ఆ అక్షరాలను అనుసరించి రాయడం ప్రారంభిస్తారు. ప్రాముఖ్యత ఇది పిల్లల విద్యకు ప్రారంభమైన శుభ సందర్భం.జ్ఞాన దేవత అయిన సరస్వతి దేవి ఆశీర్వాదంతో అక్షర జ్ఞానాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారికి నిత్యార్చనలు చేశారు తదుపరి సరస్వతి అలంకారం చేసి భక్తులకు దర్శనం ఇచ్చారు తదుపరి హెూమాది కార్యక్రమాలు చిన్న పిల్లలచే అక్షరాబ్యాసలు నిర్వహించారు ఏ వేడుకల్లో ఆలయ పరిసరాలు పండగ శోభ సంతరించుకుంది తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు పూజల అనంతరం విచ్చేసినటువంటి సుమారు 300 ల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ ఉత్సవంలలో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు , పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శరన్నవరాత్రులు

చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి



**ఎల్బీనగర్ అక్షర రేఖ ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీలో జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు సందర్భంగా ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అలంకారంతో వేద పండితులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు రేపు దుర్గాదేవిగా దర్శించి ఉన్నారని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం అందరి మీద ఉండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హెూమము మరియు అన్న ప్రసాద కార్యక్రమం తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మరియు లింగాల దశరథ్ గౌడ్ మరియు ముద్దగొని మనీష్ గౌడ్ చీర శ్రీనివాస్ గోపాల్ ముదిరాజ్ ఊరుకొండ రమాదేవి అమలా ముదిరాజ్ మరియు దుర్గా నగర్ కాలనీ డిఫెన్స్ కాలనీ లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ కర్మన్ ఘాట్ శుభోదయం కాలనీ మరియు మహిళా భక్తులు మరియు జై భవాని ఉత్సవ్ కమిటీ సభ్యులు రంజిత్ గుప్తా భావేష్ కుమార్ అర్జున్ వంశీ మనోహర్ శేఖర్ రెడ్డ గోలు వాసు చైతన్య రెడ్డి దీపక్ ముదిరాజ్ మొదలగువారు పాల్గొన్నారు

## ఘనంగా నవరాత్రి పూజలు

అన్నదాన కార్యక్రమం



**ఎల్బీనగర్ అక్షర రేఖ ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీలో జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు సందర్భంగా ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అలంకారంతో వేద పండితులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు రేపు దుర్గాదేవిగా దర్శించి ఉన్నారని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం అందరి మీద ఉండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హెూమము మరియు అన్న ప్రసాద కార్యక్రమం తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మరియు లింగాల దశరథ్ గౌడ్ మరియు ముద్దగొని మనీష్ గౌడ్ చీర శ్రీనివాస్ గోపాల్ ముదిరాజ్ ఊరుకొండ రమాదేవి అమలా ముదిరాజ్ మరియు దుర్గా నగర్ కాలనీ డిఫెన్స్ కాలనీ లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ కర్మన్ ఘాట్ శుభోదయం కాలనీ మరియు మహిళా భక్తులు మరియు జై భవాని ఉత్సవ్ కమిటీ సభ్యులు రంజిత్ గుప్తా భావేష్ కుమార్ అర్జున్ వంశీ మనోహర్ శేఖర్ రెడ్డ గోలు వాసు చైతన్య రెడ్డి దీపక్ ముదిరాజ్ మొదలగువారు పాల్గొన్నారు

## దుర్గా దేవి శరన్నవరోత్సవాల సందర్భంగా కుంకుమ పూజలు



**రాయికల్ మండలం, కిష్టంపేట గ్రామం సెప్టెంబర్29 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో దుర్గాదేవి శరన్నవరోత్సవాల భాగంగా భవాని సేన ఆధ్వర్యంలో అర్చకులు గురు లింగం వినయ్ సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళామూర్తులందరూ భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన లో పాల్గొని 8వ రోజు సందర్భంగా సరస్వతి దేవి అవతారంలో భక్తులు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవాని దీక్షపరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కోసం జగిత్యాల జిల్లా స్థాయి వార్షిక వ్యాస రచన పోటీలు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు
వ్యాసా రచన పోటీలు జగిత్యాల జిల్లా స్థాయిలో



**జగిత్యాల జిల్లా, సెప్టెంబర్ 29 : అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాల లలో చదివే ఆరవ తరగతి నుండి పదవ తరగతిచదివే విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జగిత్యాల జిల్లా స్థాయి పోటీ లను నిర్వహించి జగిత్యాల జిల్లా స్థాయి నుండి విజేతలను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర స్థాయికి పంపడం కోసం ఇట్టి పోటీ లను నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు మీడియాకు తెలిపారు. అక్టోబర్ ఆరవ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని ప్రభుత్వ పాఠశాల లలో విద్యాను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు వారు సూచించారు. తెలంగాణ రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ వారి ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రత్యేక వ్యాస రచన పోటీలను ఈసారి జగిత్యాల జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా శాఖ కన్వీనర్లు నలువాలా రాజేంద్ర ప్రసాద్ లతో పాటు, వురి మల్ల, రంగ శ్రీనివాస్ తెలుగు భాష ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సోమ వారం రోజు సాయంత్రం వేళలో మీడియాకు తెలిపారు. పోటీకి హాజరు కావాలి అని ఆసక్తి చూపే విద్యార్థిని విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉండాల్సిన నిబంధనలతో, ప్రభుత్వ పాఠశాల లలో చదువుతున్న వారికీ మాత్రమే ఇట్టి సదావకాశం కల్పించబడుతోంది అని వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి పేర్కొన్నారు. వారి నియమ నిబంధనల ప్రకారం, ఇట్టి పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం లోని ప్రసిద్ధ కవులు అయినా – బమ్మెర పోతన్న, దాశరథి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణ రావు, సుద్దాల హను మంతు, వట్టి కోట అల్వార్ స్వామి, వానమామలై వరదా చార్యులు, సుర వరం ప్రతాప రెడ్డి, పాకాల యశోదా రెడ్డి, బోయ జంగయ్య, సీ నారాయణ రెడ్డి వంటి కవుల రచన లను ఆధారంగా చేసుకోని వ్యాసాలు రాయ వలసి ఉంటుంది అని వారు తెలిపారు. జగిత్యాల జిల్లా స్థాయిలో ఐదుగురు విజేత లను ఎంపిక చేసి, తర్వాత తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీకి పంపించనున్నారు అని వారు పేర్కొన్నారు. ఇట్టి పోటీలలో పాల్గొనాలనుకునే విద్యార్థిని విద్యార్థులు అక్టోబర్ ఆరవ తేదీకి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోని తమ వ్యాసాలను జగిత్యాల జిల్లా కార్యాలయానికి సమర్పించాలి అని వారు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్ 95058 90535, 94918 46293 లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, కార్యక్రమ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో స్వర్ణమాల రెండవ స్టోర్ ఘన ప్రారంభం



**కొత్తపేట, 29 సెప్టెంబర్ (అక్షర రేఖ):** కొత్తపేట విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ సమీపంలోని పిల్లర్ నెంబర్ 1630 వద్ద టిఎన్ఆర్ సోమా కాంప్లెక్స్ దగ్గర స్వర్ణమాల రెండవ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ముద్దగోని రామ్మోహన్ గౌడ్, మల్రెడ్డి రామిరెడ్డి, చిలక ఉపేందర్ రెడ్డి, బొగ్గారపు దయానంద్ గుప్తా, దీప భాస్కర్ రెడ్డి, ముద్దగోని లక్ష్మీ ప్రసన్న గౌడ్, అమరావది లక్ష్మీనారాయణ, శరత్ చంద్ర, వరుణ్ గుప్తా, దామోదర్ గుప్తా, స్థానిక కార్పొరేటర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి దీపప్రజ్వలన చేసి స్టోర్‌ను ప్రారంభించారు. ఆ తరువాత మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టడం అభినందనీయమని అన్నారు. స్వర్ణమాల బ్రాండ్ విశ్వసనీయతను సాధించిందని, దినదినాభివృద్ధి చెంది హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఇతర పట్టణాల్లో కూడా విస్తరించాలని ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసం పొందిన సంస్థలు మాత్రమే దీర్ఘకాలం నిలబడతాయని పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ కొత్తపేటలో రెండవ స్టోర్ ప్రారంభించడం తమకు గర్వకారణమని, వినియోగదారుల కోసం ప్రత్యేక గోల్డ్ సేవింగ్స్ స్కీమ్‌ను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాదులో ప్రత్యేకంగా స్వర్ణమాల షోరూమ్‌లలోనే అందుబాటులో ఉండే ప్రత్యేక స్కీములను వినియోగదారులకు అందజేస్తామని వెల్లడించారు. మహిళలకు అన్ని రకాల ఆధునిక డిజైన్లతో వజ్రాభరణాలు మరియు బంగారు ఆభరణాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వినియోగదారులు ఇచ్చే ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ బొగారపు, శరత్ చంద్ర బొగారపు, వరుణ్ చంద్ర, ఋషి ,పన్యాల, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొని స్టోర్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## సిద్దిపేట భారత్ నగర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు.



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 29, సిద్దిపేట ప్రతినిధి.** సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు 41 వ వార్డు సద్దుల బతుకమ్మ ఘనంగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు బతుకమ్మ ఘనంగా జరిగింది భారత్ నగర్ లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## రూ.345 కోట్లతో జోగులాంబ ఆలయాల అభివృద్ధి





రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
జోగులాంబ దేవికి పట్టు వస్త్రాలు సమర్పణ

**జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 29 (అక్షర రేఖ) :** తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తి పీఠం జోగులాంబ దేవి ఆలయాలను మూడు విడతల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్వ వైభవం తీసుకొస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ తో కలిసి మంత్రి కొండా సురేఖ సోమవారం అలంపూర్ ఆలయాలను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే విజయుడు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఆలయ కమిటీ చైర్మన్, ఈవో, అర్చకులు, ఆలయ సిబ్బంది సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మవారి స్వామివారి ఆలయాలు జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.మూల నక్షత్ర శుభ సమయంలో వేద పండితులు జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ విలేకరులతో మాట్లాడుతూ... మొదటి విడతలో రూ.32 కోట్లు, రెండో విడతలో రూ. 24 కోట్లు, మూడో విడతలో రూ. 345 కోట్లతో అలంపూర్ ఆలయాలను సుందరీకరణ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివక్ష లేకుండా కృషి చేస్తుందన్నారు. గోదావరి కృష్ణ తుంగభద్ర పుష్కరాలను నిర్వహిస్తూ, ఇక్కడ ఆలయ అభివృద్ధి విషయంలో ప్రణాళిక ప్రకారం అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గద్వాల సంస్థానం వారసులు కృష్ణ రాంభూపాల్ ఉత్సవాలలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. అలంపూర్ ఆలయాల అభివృద్ధి కోసం మూడు విడతల్లో నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా రూ 48 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.సీఎం ప్రత్యేక చొరవతో అలంపూర్ ఆలయాలు పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామన్నారు.అభివృద్ధి జరిగితే పర్యటకులు అధికంగా వస్తారని, ఆలయ భూములను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్, మాజీ జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఈవో, ధర్మకర్త విశ్వనాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల జాతర ప్రారంభమైంది తెలంగాణ పల్లెల్లో




**యాచారం అక్షర రేఖ 29. 9. 2025** నేటి నుంచి తనిఖీలు షురూ. ఎన్నికల కోడ్ అమల్లోకి మీ వద్ద అంతకుమించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్న సీజ్ చేయబడును. తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలో ని 31 జిల్లాలో 565 మండలాల్లో మొత్తం ఐదు దేశాల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే రోజు నుంచి ప్రారంభమవుతుంది. ఐదు దేశాల్లో ఎంపీటీసీ. జెడ్ పి టి సి. సర్పంచ్. వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11 తో ముగిస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చేస్తుంది. ఎన్నికల ప్రక్రియ మూసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం. తో . ప్రభుత్వ పథకాలు. అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలుంటాయి. ఇది తప్పనిసరి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది ఇది అక్షరాల నిజం. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్న. సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు జాగ్రత్త సుమా. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే. ఎన్నికల అధికారులు ఐటి జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవిన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజా ప్రతినిధులు. సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనాలను పాటించాలి ఇది మన మంచి కోసమే. అనవసర ఇబ్బందులను లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధూపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సరైన పత్రాలు ఉంటేనే అనుమతి అత్యవసర వైద్యం కళాశాలల ఫీజులు. వ్యాపారం పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే జతి చేసిన డబ్బులను తిరిగి ఇస్తారు అధికారులకు చూపించవలసిన ఆధారాలు. బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చిట్టి. వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు. వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎట్టి పరిస్థితుల్లోనూ పైన చూపిన విధంగా పాటించాలి

## అమలు కానీ హామీలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి పోస్ట్ కార్డు

మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 29, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, మహిళ సోదరిమనులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో అమలు కానీ హామీలపై బిఆర్ యస్ పార్టీ ఇంటింటికి పోస్ట్ కార్డు.మహిళలకు పెద్ద పండుగ బతుకమ్మ కేసీఆర్ హయాంలో బతుకమ్మ పండుగకు చీరలు అందించేవరని ఇప్పుడు 800రూపాయల ఇందిరమ్మ చీరలు మహిళలకు ఇస్తామన్నారు దాని ఊసే లేదు 4000పెన్షన్ చేస్తా అని, రైతులను గోస పెట్టుడు ఢిల్లీకి సంచులు మోసుడు తెలంగాణ కు తండ్రి లాంటి కేసీఆర్ ని తిట్టడం పిచ్చి మాటలు బంద్ చెయ్. ప్రజలను మోసం చేస్తేనే ఓట్లు వస్తాయని నీవే చెప్పినవ్ అందుకే ప్రజలు ఇప్పుడు అన్ని గమనిస్తున్నారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ నేను మాట్లాడిన మాటలు వార్తలు రాకుండ జగిత్యాల స్థానిక నాయకులు మీడియా యాజమాన్యం తో ఒత్తిడి తీసుకువచ్చి వార్తలు వేయద్దు అని చెప్పడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.మీడియా సమాజానికి 4వ స్తంభం అని అన్నారు.మార్పు మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి బతుకమ్మ పండుగకు ఇస్తామన్నా చీరలు ఏవి మహిళ సంఘాలకు ఇవ్వలేదు రేషన్ కార్డు ఉన్న అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వాలి.తులం బంగారం హామీ ఏమైంది అన్ని హామీలు మోసమే.మంత్రి సీతక్క మాట్లాడుతూ నేతన్నలు చీరలు తయారు చేయలేదనడం మీ నిర్లక్ష్యానికి నిదర్శనం. స్థానిక ఎన్నికల్లో మీకు బుద్ధి చెపుతాము. కేసీఆర్ హయాంలో బీసీ, యస్సి, యస్టి మైనారిటీ వర్గాల ప్రజలకు న్యాయం జరిగింది.పార్లమెంట్ లో చట్టం తర్వాత సమన్యాయం, చట్టభద్ధత లభించి బి సి లకు న్యాయం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వొళ్లెం మల్లేశం, జగిత్యాల రూరల్, అర్బన్, సారంగాపూర్,బీర్పూర్, రాయికల్ మండల అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, తెలు రాజు,నేరెళ్ల సుమన్,బర్క%శీ% మల్లేశం, మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, నాయకులు పునుగోటి కమలాకర్ రావు సాగి సత్యం రావు, కమలాకర్ రావు హరీష్ కల్లూరి, ఆది రెడ్డి,ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 29, అక్షర రేఖ :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఉగ్రకాలి యూత్ వారు నిర్వహించిన అమ్మవారిని దర్శించుకున్న స్వర్గీయ, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి తనయుడు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకి జమ్మికుంట పట్టణ అక్క చెల్లెళ్లకి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిట్ల తిరుపతి, కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పోత్నూర్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మాజీ సర్పంచ్ మంజుల బాలయ్య



**అక్షర రేఖ న్యూస్ (సెప్టెంబర్ 29 నిజామాబాద్ జిల్లా ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం పోతునూరు గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్న మహిళలు ఈ సందర్భంగా పోతునూర్ గ్రామ మాజీ సర్పంచ్ మంజుల బాలయ్య మాట్లాడుతూ గ్రామంలో మహిళా మణులు అందరూ బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ బతుకమ్మ సంస్కృతిని కాపాడుకోవడం మహిళలందరి బాధ్యత అని మహిళా మణులందరూ మన తెలంగాణ బతుకమ్మ సంస్కృతిని నిలబెట్టుకోవాలని ప్రతి సంవత్సరము బతుకమ్మ పండుగను గుణక పువ్వులతో తంగేడి పువ్వులతో బతుకమ్మనుపేరించితెలంగణా సంస్కృతి కాపాడుకోవాలని చెప్పట్లతో బతుకమ్మ ఆడి మన సంస్కృతిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరినీ తెలిపారు. పోత్నూర్ గ్రామంలోని మహిళలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు .పోతునూరు గ్రామంలో ప్రతి సంవత్సరము గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు కోసం ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేసిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధర్మారం లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 29, అక్షర రేఖ న్యూస్** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను చాలా గొప్పగా వేడుకగా ఆనందోత్సవాల మధ్య కోలాహాలంతో నిర్వహించుకున్నారు. సాంప్రదాయాలను పాటిస్తూ పండుగలను నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ బతుకమ్మ పండుగని ఆడపడుచులు ఆటపాటలు మధ్య వాడవాడలో రామ రామ ఉయ్యాల అంటూ మల్లచ్చే ఏడాది మళ్లీ రా అంటూ ఊరి చెరువులో నిమజ్జనం చేశారు. గొల్లపల్లి మండలం పరిధిలోని దమ్మన్నపేట గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళల కోలాటాలతో అంగరంగ వైభవంగా ఆటపాటల మధ్య బతుకమ్మను సాగనంపారు.

# రాష్ట్ర అధ్యక్షునిగా బహుజన సమాజ్ పార్టీ నియమితులైన సందర్భంగా గౌరవ శ్రీ ఇబ్రహీం శేఖర్ గారికి ధన్యవాదాలు

**యాచారం అక్షర రేఖ సెప్టెంబర్ 29 . 9.2025** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ముద్దుబిడ్డ భోజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా గౌరవ శ్రీ ఇద్దాం శేఖర్ గారికి బ్రాహ్మణ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నాడు భారత్ గార్డెన్ లో అభినందన సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులు నేషనల్ కోఆర్డినేటర్ గౌరవంఅంతర్ సింగ్ రావు గారు మాజీ ఎమ్మెల్సీ. రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరవ ఎం బాలయ్య గారు రాష్ట్ర అధ్యక్షులుగా గౌరవ ఇబ్రహీం శేఖర్ గారు రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరవాన్నిశాన్ని రామచందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల ప్రభుదాస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి గ్యారేజ్ జగన్ గారు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి గౌరవ దొడ్డి శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్నాడు రాములు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అనంతరావు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిగళ్ల



నితిన్ కిషోర్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ గారు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శాంత హాల్ టికెట్ స్వప్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్ ఇబ్రహీంపట్నం మహేందర్ ఇబ్రహీంపట్నం నియోజవర్గం మున్సిపాలిటీ అధ్యక్షుడు మందార రాజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు చేరుకోరుడి కరుణాకర్ నాలుగు మండలాల అధ్యక్షులు మరియు కమిటీ నాయకులు నాలుగు మున్సిపాలిటీ అధ్యక్షులు మరియు కమిటీ నాయకులు గ్రామ నాయకులు వార్డు బూతు సెలెక్ట్ నాయకులు బివిఎఫ్ నాయకులు మహిళా నాయకులు బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు బహుజన



సమాజ్ పార్టీ అభిమానులు బహుజన వాదులు అంబేద్కర్ వాదులు భోజన ప్రజలు అగ్రవర్ణంలో ఉన్న పేద ప్రజల వివిధ కులాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా గ్రూప్ 1,గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 28** ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1,గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్ల పాలనలో నిరుద్యోగుల కోసం ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల్లోనే అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని ఆయన చెప్పారు. కేటీఆర్ గ్రూప్ ఒన్ ఉద్యోగాలు డబ్బులు తీసుకుని ఇచ్చారని గ్రూప్ 1 ఉద్యోగులను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కష్టపడి ఉద్యోగం సాధించిన వారి పట్ల నాయకులు ఆ విధంగా మాట్లాడటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. గ్రూప్ 1 గ్రూప్ 2 సాధించిన ఉద్యోగుల కు వారి తల్లిదండ్రులకు కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి,రాష్ట్ర మంత్రి వర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు..

## సిద్దిపేట లో శ్రీ సాయి నగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు.





**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 29, సిద్దిపేట ప్రతినిధి.** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ సాయి నగర్ కాలనీలో దుర్గమాత సన్నిధిలో బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగ గా జరిగింది పెద్దలు, పిల్లలు, మహిళలు వివిధ రకాల ప్రసాదాలతో బతుకమ్మ ఆడి చెఱువు లో బతుకమ్మలు వేసి అందరు కలిసి బతుకమ్మ మళ్ళీ రావమ్మా బ్రతుకునివమ్మ అని వేడుకొని ప్రసాదాలు ఆరగించి బతుకమ్మ వేడుకను ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్....

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 29** మధిర : నూతనంగా ఏర్పడిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు క్లబ్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో....గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి,కొంగర మురళి , మిరియాల శ్రీనివాసరావు, రావిరాల శశి కుమార్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి,కార్యదర్శి చేకూరి వినోద్,కోశాధికారి పల్లపోతు ప్రసాద్ రావు,సుంకర సీతారామ్, రావూరి కృష్ణ ప్రసాద్, గుగులోతు మురళి, పి.జగదీష్,దుబ్బాసి రాజేష్, వేములకొండ రాము,చల్ల శ్రీనివాసరెడ్డి, వేముల నవీన్ కుమార్, తలారి రమేష్,కటికల శ్యామ్,పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు,కన్నె పోగు కిషోర్.మంద రామకృష్ణ, ఇరుగు పుల్లారావు,గద్దల కళ్యాణ్,





కోట వెంకట్, వేల్పుల రామారావు,కోట రాకేష్. కోన నరసింహారావు. తోట సాయి,కందుకూరి నరేష్ ఉన్నారు.

## సుడిగాలి సుధీర్ గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ బుల్లితెర,

సుధీర్ ఆనంద్, ప్రసన్న కుమార్ కోట, శివ చెర్రీ, రవికిరణ్, వజ్ర వారాహి సినిమాస్ ప్రొడక్షన్

నంబర్ 1 "హైలెస్సో" ఈరోజు గ్రాండ్‌గా లాంచ్- ముహూర్తం షాట్‌కు క్లాప్ కొట్టిన వివి వినాయక్

వెండి తెర రెండింటిలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అతని కొత్త చిత్రం ఈరోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంను వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి హైలెస్సో అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు. ఇది పల్లె వాతావరణంలో తరచూ వినిపించే మాట నుంచి తీసుకోవడం విశేషం. టైటిల్ లోగోను ఓడ ఆకారంలో డిజైన్ చేసి 'అక్షరాన్ని మహిళా కాలు ఆకారంలో చూపించారు. చేతిలో ఆయుధం పట్టిన ఓ మిస్టీరియస్ ఫిగర్ ఆకట్టుకుంది. టైటిల్ పోస్టర్‌కు మైథలాజికల్, రూరల్ టచ్ ఇచ్చారు. బంగారు పాదసరాలు, మేత్తెలతో అలంకరించిన కాలు, పెద్ద



పచ్చ ఆకు మీద అడుగు వేస్తూ కనిపిస్తుంది. ఆ ఆకుపై వేపుడు కోడి, మేక తలలు, అన్నం, పూలు, సింధూరంతో కూడిన బ్యాక్ డ్రాప్ ఉంటుంది. దాని పక్కన రక్తం తడిసిన ఖడ్గం ఉండటం, దేవతా శక్తి, త్యాగం, ఘర్షణలకు సంకేతంగా నిలుస్తుంది. ఈ పోస్టర్‌నే చూసి కథ ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతోందో అర్థమవుతుంది. ఈ చిత్రం లాంచ్ వేడుక ఘనంగా జరిగింది. హీరో నిఖిల్ టైటిల్‌ను లాంచ్ చేశారు. బన్నీ వాసు స్క్రిప్ట్‌ను అందజేశారు. దర్శకులు వశిష్ట, చందూ మొండేటి, మెహర్ రమేశ్ కెమెరాను ఆన్ చేయగా, ముహూర్తపు షాట్‌కు వి.వి. వినాయక్ క్లాప్ కొట్టారు. దర్శకుడు ప్రసన్న కుమా?

## ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

లిజెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలకు 2 కోట్లు మంజూరు చేసిన ఈనాడు సంస్థకు ధన్యవాదాలు

లిఏదులాపురం మున్సిపాలిటీలో ఈనాడు ద్వారా నిర్మిస్తున్న జలగం నగర్ జెడ్పీహెచ్. ఎస్. పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 29** ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాలను తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయ నిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న కొత్త పాఠశాల భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఈనాడు పత్రిక స్టేట్ బ్యూరో ఎం.ఎల్. నర్సింహారెడ్డి లతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనీవినీ ఎరుగని వరద గత సంవత్సరం మన ప్రాంతాన్ని దెబ్బతీసిందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ప్రాణాల కాపాడు కున్నామని అన్నారు. జలగం నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వరదలలో పూర్తి స్థాయిలో మునిగి పోయిందని, ఈ కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఈనాడు సంస్థ 2 కోట్ల రూపాయలతో పాఠశాల నిర్మిస్తున్నదని అన్నారు. జలగం నగర్ పాఠశాల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేసినందుకు ఈనాడు సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారం కోసం తాపత్రయ పడకుండా విలువలతో ఈనాడు సంస్థ పని చేస్తున్నదని, విపత్తుల సమయంలో దేశ వ్యాప్తంగా ముందుండి తమ వంతు సహాయం అందిస్తున్నదని మంత్రి తెలిపారు. రామోజీరావు ఆలోచనల మేరకు ఈనాడు సంస్థను నడుపుతున్న సభ్యులకు మంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రజల హృదయాలలో ఈనాడు పేపర్ కు, రాత్రి 9.00 గంటల ఈటివి న్యూస్ చిరస్థాయిగా నిలిచిపోయిందని, నమ్మకానికి మారు పేరుగా ఈనాడు సంస్థ పని చేస్తున్నదని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో జర్నలిజానికి బెంచ్ మార్క్ గా ఈనాడు సంస్థ పేరు సాధించిందని అన్నారు. పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారులు శ్యామ్సన్, శ్రీనివాసరావు, ఈనాడు ప్రతినిధులు, హెడ్ మాస్టర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు బకాయిల పత్రం విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు...



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 29** నాయకులు బకాయిల పత్రం విడుదల చేయడాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.. గతం మరిచి మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.పది సంవత్సరాల పాలనలో చేసిన వాగ్దానాలు ఎన్ని నెరవేర్చారని ఆయన ప్రశ్నించారు. మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను ఎన్ని పరిష్కరించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు..దళితులకు మూడెకరాల భూమి,డబుల్ బెడ్ రూం ఇళ్ళు,ప్రతి ఇంటికి ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన నాయకులు అన్ని వర్గాల వారిని మోసం చేసిన వారికి 21 వేల కోట్ల రైతు రుణమాఫీ,సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం,సన్నబియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంని విమర్శించే నైతిక హక్కు నాయకుల కు లేదన్నారు.ఇందిరమ్మ పాలనలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నాయకత్వం లో చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు లక్షల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారని ఆయన ఆరోపించారు.ఇలాంటి చౌక బారు విమర్శలు ప్రజల్లోకి తీసుకుపోయిన ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని,సంక్షేమం గమనిస్తున్నారని నాయకులు చేసే అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాయల నాగేశ్వరరావు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 29** ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ముత్తారెడ్డి, గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా తమ స్థలంలో అక్రమంగా కాలువ తవ్వారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం మమత రోడ్డుకు చెందిన సాంబశివరావు, తనకు స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ వస్తున్నదని, తనకు ప్రభుత్వ ఇండ్ల స్థలం లేదా వ్యవసాయ భూమి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. కళాశాల మైదానం నందు దీపావళి షాపులు ఏర్పాటు చేయటకు అనుమతి ఇప్పించాలని కోరుతూ వ్యాపారస్థులు దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## గోల్లపల్లిలో వైభవంగా వాసవీమాత పుష్పాలంకారం

భక్తిరసపూర్ణ పూజా భజనల ఘనోత్సవం గోల్లపల్లి




**గోల్లపల్లి, సోమవారం, సెప్టెంబర్ 29, 2025 (అక్షరరేఖ న్యూస్** గోల్లపల్లి పట్టణంలోని కన్యాకాపరమేశ్వరి వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా పుష్పాలంకారం మహోత్సవం నిర్వహించబడింది. సంఘం అధ్యక్షుడు అనంతుల భూమయ్య నాయకత్వంలో సనాతన ధర్మ శాస్త్రపద్ధతులకు అనుగుణంగా ఈ పూజా కార్యక్రమం ఘనంగా జరగగా, ఆలయం అంతటా ఆధ్యాత్మిక కాంతి పరచి భక్తుల మనసులను పరవశింపజేసింది. వాసవీమాతకు పుష్పాలంకారం ప్రత్యేక శోభను చేకూర్చింది. వందలాది రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించబడిన అమ్మవారి విగ్రహం పుష్పవనంలా కాంతులు వెదజల్లింది. మల్లెల సువాసనలు, గులాబీల రంగుల శోభ, చామంతుల పరిమళాలు, మరెన్నో పుష్పాల సమ్మేళనం ఆలయం నిండా ఆహ్లాదాన్ని ప్రసరింపజేసింది. ప్రతి పువ్వు భక్తి భావానికి ప్రతీకగా, ప్రతి అలంకరణ వాసవీమాత శృంగారత్మక రూపానికి ప్రతిరూపంగా నిలిచింది. పూజా కార్యక్రమం వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రారంభమైంది. పండితులు శాస్త్రోక్తంగా దీపారాధన, అభిషేకం, నైవేద్య సమర్పణలు నిర్వహించి వాసవీమాత కృపాకటాక్షం కోసం ప్రార్థనలు చేశారు. నైవేద్యంగా పాయసం, దధ్యన్నం, ఫలముల సమర్పణ ప్రత్యేకంగా ఉండగా, భక్తులు భక్తిశ్రద్ధలతో సమూహంగా పుష్పార్చనలు చేశారు. వాసవీమాతకు ప్రత్యేక పుష్పమాలలు, పుష్పకంకణాలు, పుష్పరజతాలు సమర్పించబడ్డాయి. పుష్పాలంకార అనంతరం నిర్వహించిన భజనసమారోహం మరింత భక్తిరసాన్ని నింపింది. స్థానిక భజన బృందాలు వాసవీమాత కీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించగా, భక్తులు ఒక్కస్వరంతో పాల్గొని ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయారు. వేదపండితుల శ్లోకపఠనాలు, మహిళల మంగళగీతాలు, యువత స్వరాల మాధుర్యం కలసి ఒక భక్తిమయ వాతావరణాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు అనంతుల భూమయ్య మాట్లాడుతూ వాసవీమాత ఆరాధన సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, శాంతి స్థాపనకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పుష్పాలంకారాన్ని ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించేందుకు సంఘం కృషి చేస్తుందని, ఆర్యవైశ్య సమాజంలోని ప్రతి కుటుంబం ఈ పవిత్ర సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహిళలు, యువత పుష్పాల సేకరణ, మాలల తయారీ, ఆలయ అలంకరణలో విశేషంగా పాల్గొని భక్తి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. గ్రామస్థులు, పల్లె ప్రతినిధులు, సంఘ సభ్యులు, దాతలు కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, పరంపర, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. నైవేద్య విరివిగా పంచిపెట్టడంతో భక్తులందరూ వాసవీమాత ప్రసాదం స్వీకరించి ఆనందభరితులయ్యారు. గోల్లపల్లి పట్టణంలో వాసవీమాత పుష్పాలంకారం ఆధ్యాత్మికతకు, సంప్రదాయ సంస్కృతికి, సామాజిక సమన్వయానికి నూతన శోభ చేకూర్చి భక్తుల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచింది.

# అలైన్‌మెంట్ మార్చండి.. పరిహారం పెంచండి

-మొదటిపేజీ తరువాయి

లోపలివైపు అవుతుందని.. ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) లోపలి వైపు ఉన్న పరిశ్రమలను అవతలి వైపు తరలించాలన్న అంశం తెరపైకి వచ్చినట్లుగానే భవిష్యత్తులో ఆర్ఆర్ఆర్ లోపలి వైపు ఉన్న పరిశ్రమలను సైతం దూరంగా తరలించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ పరిశ్రమకు ఇబ్బంది వస్తుందన్న ఉద్దేశంతో అధికారులు అలైన్‌మెంట్ మార్చారని నిర్వాసితులు వాదిస్తున్నారు.

దీనికితోడు గతంలో జాతీయ రహదారి కోసం భూమి కోల్పోయి, ఆ తర్వాత డిండి ప్రాజెక్టు రిజర్వాయర్ కోసం భూమి కోల్పోయి, ఇప్పుడు ఆర్ఆర్ఆర్ కోసం కూడా భూమి కోల్పోతే ఇక తమకు మిగిలేదేమి ఉంటుందని నిర్వాసితుల్లో ఎక్కువ మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోనీ ప్రభుత్వం పరిహారమన్నా ఎక్కువ ప్రకటించిందా అంటే భూముల ధరలతో పోలిస్తే ఎనిమిదో వంతు కూడా లేదని వారు వాపోతున్నారు. త్వరలో జిల్లా కలెక్టరేట్ ముట్టడితో ఆందోళనను మరోసారి ఉధృతం చేస్తామని చెబుతున్నారు.




**సంగారెడ్డి వద్ద కూడా..**

సంగారెడ్డి పట్టణానికి చేరువగా ఉన్న సదాశివపేట్, కొండాపూర్ మండలాల్లోని ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితుల్లోనూ తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌కు చేరువగా ఉండే ప్రాంతాల్లో ఒక్కో ఎకరం మార్కెట్ రేటు ప్రకారం రూ. 2%–%3 కోట్ల దాకా పలుకుతుంటే ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాత్రం రూ. 30 లక్షల్లోపే ఉంటుందన్న ప్రచారం జరగడంతో ఈ ధరకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని నిర్వాసితులు తెగేసి చెబుతున్నారు. పరిహారం పెంపు కోసం గతంలో ఆందోళనలు చేసిన నిర్వాసితులు తాజాగా ఆర్ఆర్ఆర్ టెండర్లు ఖరారు కానున్న నేపథ్యంలో మళ్లీ ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యేతో వారు చర్చించగా పరిహారాన్ని పెంచాలనే డిమాండ్‌తో ఆందోళన చేపట్టాలని ఆయన సూచించారు.

**రంగంలోకి దిగిన కాంగ్రెస్ నేతలు**

ప్రభుత్వం భూముల ధరలు పెంచేందుకు కసరత్తు చేస్తోందన్న వార్తలు వస్తుండటంతో కొందరు కాంగ్రెస్ నేతలు భూ నిర్వాసితుల ఆందోళనకు తెరదించేలా అనుకూల ప్రచారం ప్రారంభించారు. మిగతా ప్రాంతాల్లో భూముల ధరల పెంపు ఎంత ఉన్నా రింగు అలైన్‌మెంట్ పరిధిలోకి వచ్చే భూముల ధరలను మాత్రం ప్రభుత్వం భారీగా పెంచనుందని.. అందువల్ల ఆందోళనకు దిగొద్దని నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

**పోలీసు సహకారం తీసుకోనున్న ఎన్‌హెచ్ఏఐ..**

వచ్చే నెలలో సుమారు రూ. 2 వేల కోట్ల పరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసి భూములను ఆ్యదీనంలోకి తీసుకోవడానికి ఎన్‌హెచ్ఏఐ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతానికి పంటలు వేసుకున్న భూములను వదిలేసి మిగతా వాటిని స్వ్యాదీనం చేసుకొనేందుకు సిద్ధమవుతోంది. గెజిట్ విడుదలతో సాంకేతికంగా ఆ భూములన్నీ ఎన్‌హెచ్ఏఐ అధీనంలోకి వచ్చినప్పటికీ భౌతికంగా వాటిని స్వ్యాదీనం చేసుకోవాల్సి ఉంది. ఆ సమయంలో నిర్వాసితులు ఆందోళన చేసే అవకాశం ఉన్నందున పోలీసుల సహకారం తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది.

# బదిలీలు, ప్రమోషన్లపై నిషేధం

-మొదటిపేజీ తరువాయి

బహిరంగ సభల నిర్వహణ, ఓటర్లను ప్రలోభపరిచే అవినీతి చర్యలు, తదితరాలపై పోలీస్‌శాఖ కచ్చితమైన చర్యలు తీసు కోవాలని సూచించింది. సోమవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసినందున, అప్పటి నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరంద్ తెలియ జేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలోని సంబంధిత ప్రాంతాల్లో కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతోనే..**

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ముందస్తు కార్యకలా పాలను ముగించి, ముసాయిదా షెడ్యూల్‌ను పంపించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం (కాంకరెన్స్)తో ఎన్నికల తేదీలను ఖరా రు చేసినట్టు పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల స్థానా లకు సంబంధించి మండల, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ లకు రిజర్వేషన్లు తెలియజేసిందని తెలిపింది. ఆ తర్వాత సీఎస్, డీజీపీ, పీఆర్ఆర్‌డీ, ఆర్థిక, ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శులు, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్, ఎస్ఈసీ కార్యదర్శిలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించినట్లు వెల్లడించింది. ఈ శాఖలకు చెందిన అధికారులంతా సూచించిన షెడ్యూల్ తేదీ లకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణకు సంసిద్ధతను వ్యక్తం చేసి నట్టు వివరించింది. స్థానిక ఎన్నికల నిర్వహణ గడువును సెప్టెంబర్ 30 నుంచి మరో 45 రోజుల పాటు పొడిగింపు కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్‌ను దాఖలు చేసినట్టు వెల్లడించింది.

**జిల్లాల్లో ఏర్పాట్లపై ఎస్ఈసీ సమీక్ష**

స్థానిక ఎన్నికలు జరగనున్న 31 గ్రామీణ జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలు, శాంతి భద్రతల పరిస్థితి, ఎన్నికలకు సంబంధించిన సన్నాహాలను రాష్ట్ర ఎన్నికల సంఘం సమీక్షించింది. సోమవారం జిల్లా కలెక్టర్లు ( జిల్లా ఎన్నికల అధికారులు), కమిషనర్లు/ ఎస్పీలు, ఇతర జిల్లాస్థాయి ఎన్నికల అధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ, పీఆర్‌శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర అధికారులు పాల్గొన్నారు. పోలింగ్ శాంతియుత వాతా వరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఇద్దరు పిల్లలకు మించొద్దు**

మండల, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో.. ఇద్దరికి మించి పిల్లలు ఉన్నట్టయితే పోటీ చేయడానికి అనర్హులు. గతంలో ఉమ్మడి ఏపీలో చంద్రబాబు సర్కార్ ఈ నిబంధన తీసుకువచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిబంధన ఎత్తి వేశారు. తెలంగాణ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం కొనసాగుతోంది. రాష్ట్ర కేబినెట్‌లో ఈ అంశం చర్చకు రాగా, ఈ నిబంధనను కొనసాగించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే పట్టణ స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ హయాంలో ఈ నిబంధనను తొలగించారు.

## లిక్కర్ షాపుల కోసం సిండికేట్లు

వరంగల్

రాష్ట్రంలో కొత్తగా బ్రాండీ షాపుల నిర్వహణ కోసం ఎక్సైజ్ శాఖ దరఖాస్తుల స్వీకరణ కు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించి, 23న దుకాణాల కేటాయింపుకు లక్కీ డ్రా నిర్వహించనున్నారు. డ్రాలో ఎంపికైన షాపుల యజమానులు 24 తేదీ వరకు మొదటి విడత లైసెన్సు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.డిసెంబర్ 1 నుండి కొత్త మద్యం షాపులో మద్యం విక్రయాలు ప్రారంభిస్తారు. మహబూబాబాద్ జిల్లాలో 59 మద్యం షాపులకు 2027 నవంబర్ 30 వరకు కొత్తగా లైసెన్స్ పొందిన యజమానులు రెండేళ్ల పాటు మద్యం విక్రయాలు నిర్వహించాల్సి ఉంటుంది.అయితే గత రెండేళ్ల క్రితం మద్యం షాపుల నిర్వహణ సమయంలో దరఖాస్తు ఫీజు రెండు లక్షలు ఉండగా ఇప్పుడు మరో లక్ష రూపాయలు పెంచి మూడు లక్షలకు నిర్ణయించారు. ఒక్క వ్యక్తి మూడు లక్షల రూపాయల చొప్పున చెల్లిస్తూ ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. దరఖాస్తు రుసుము మూడు లక్షలు తిరిగి చెల్లించబడదు. లక్కీ డ్రా ద్వారా మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ కేటాయిస్తుండడంతో ఒక్కో దరఖాస్తు చేస్తే షాపు లభిస్తుందో లేదో అన్న అనుమానంతో 'సిండికేట్' గా ఏర్పడుతున్నారు. 10 వేల నుంచి లక్షా రెండు లక్షల వరకు స్థాయికి బట్టి తలా కొంత పోగేసి మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసేందుకు కూటమి కడుతున్నారు. మద్యం షాపు నిర్వహించే ప్రస్తుత వ్యాపారులతో పాటు కొత్తవారు కూడా ఈ రంగంలోకి రావడానికి ఉత్సాహం చూపిస్తున్నారు.ఈ క్రమంలో ఎక్కువగా వ్యాపారం సాగే మద్యం షాపుల వివరాలను సేకరించి, ఆ షాపులకు ఎక్కువ దరఖాస్తులు చేసి డ్రాలో దక్కించుకునే విధంగా వ్యూహరచన చేస్తున్నారు. దీనితో దరఖాస్తు ఫీజు 3 లక్షల రూపాయలు తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో, ఒక్కరే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసే పరిస్థితి లేకపోవడంతో కూటమి గా ఏర్పడుతున్నారు. ఎవరెంత పెట్టుబడి పెడితే ఒకవేళ గనుక ఆ షాపు డ్రాలో దక్కితే వారికి అందులో డబ్బులు చెల్లించిన ప్రకారం వాటా ఇచ్చే విధంగా ముందుగానే 'అగ్రిమెంట్' చేయిస్తున్నారు. పదివేల రూపాయలు ఉన్నా 30 మంది కలిసి ఒక దరఖాస్తు చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. అలాగే లక్ష, 50,000, ఇద్దరు కలిసి లక్షన్నర చొప్పున, మరికొందరు సొంతంగానే ఐదు నుంచి పది షాపుల వరకు, ఇంకొందరు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేయడానికి ప్రయత్నాలు ఆల్రెడీ మొదలుపెట్టారు. గత నెల రోజుల నుండి కొత్త మద్యం షాపుల నిర్వహణ కోసం ఎక్సైజ్ శాఖ ఎప్పుడు ప్రకటిస్తుందో నన్న ఆత్రుతతో ఎదురుచూస్తుండగా, గురువారం ఎక్సైజ్ శాఖ ప్రకటనతో ఔత్సాహికులు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. పూర్తిగా అదృష్టం పైనే మద్యం షాపు కేటాయింపు ఆధారపడి ఉండడంతో దరఖాస్తు ఫీజు చెల్లించడంతోపాటు 'లక్కు' ఎవరిపై ఉందనే అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఎవరి పేరు పై బాగుందో చూసి చెప్పండని, జాతకాలను చూపిస్తున్న చూపించుకుంటున్నారు. పేర్లలో అక్షరాలు, సంఖ్యల ఆధారంగా జాతకం బాగుంటే లక్కీ డ్రాలో బ్రాండీ షాపు దక్కుతుందని జాతకం చూసి చెప్పే పండితుల సూచన మేరకు ఆ 'నామ'దేయుల కోసం వెతుకులాట ప్రారంభించారు.అన్నా నీ పేరు మీద జాతకం చూపిస్తే 'బలం' బాగుందని చెప్పారు.. దరఖాస్తు ఫీజు నేనే కడతా.. డ్రాలో షాపు వస్తే కొంత 'గిఫ్ట్' ఇస్తా.. షాపు కోసం నీ పేరుపై దరఖాస్తు చేస్తానంటూ డబ్బున్న కొందరు జాతక ప్రకారం అనుకూలమైన వారి వెంట పడుతున్నట్లు ప్రచారం సాగుతుంది.

## నరక ప్రాయం... ఈ రహదారి...

రంగారెడ్డి

మేడ్చల్ జిల్లా పరిధిలో 44 వ నెంబర్ జాతీయ రహదారి నరకప్రాయంగా తయారైంది. ఒకవైపు ఫ్లైఓవర్ పనులు, మరోవైపు భారీ వర్షాలతో గుంతల మయంగా మారడంతో ఈ రోడ్డు మీద ప్రాణాలు అరచేతుల పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. 44వ నెంబ రు జాతీయ రహదారి జిల్లా పరిధిలో సుచిత్ర సర్కిల్ నుంచి కాళ్లకల్ వరకు ఉంది. జిల్లా పరిధిలో మొత్తం ప్రమాదకరంగా ఉంది. రద్దీ ఎక్కువగా ఉంటున్నం దున పలు ప్రాంతాల్లో ఫ్లైఓవర్ లు నిర్మిస్తున్నారు.మరికొన్ని చోట్ల రోడ్డు వెడల్పు చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు మీద ఇప్పటివరకు 40 మందికి పైగా మృత్యువాత పడ్డారు. వాస్తవానికి ఫ్లైఓవర్ పనులు రోడ్డు వెడల్పు చేసిన తర్వాత ప్రారంభించాలి. కానీ చాలా చోట్ల రోడ్డు వెడల్పు చేయకుండానే ఫ్లైఓవర్ పనులు ప్రారంభించడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. అంతేగాక ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నప్పటికీ వాహనాలు వెళ్లడానికి రోడ్డు మరమ్మ తులు చేపట్టాలి. కొంపల్లి నుంచి సుచిత్ర మధ్యలో సర్వీస్ రోడ్డు వేసి రోడ్డు మధ్యలో ఫ్లై ఓవర్ పిల్లర్లు వేస్తున్నారు. మేడ్చల్ మాత్రం ఇరుకు రోడ్డు మధ్యలోనే ఫ్లైఓవర్ పిల్లర్లు నిర్మిస్తున్నారు.మేడ్చల్ లో జాతీయ రహదారి మరీ దారుణంగా తయారయింది. పట్టణ మధ్య నుంచి ఇరుకు రోడ్డు ఉండడం, పనులు జరుగుతుండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాదచారులు రోడ్డు దాటడానికి వీలు లేకుండా ఉంది. ప్రస్తుతం పండుగ సీజన్ కావడంతో వాహనాల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. అంతేగాక ప్రతిరోజు వర్షం కురుస్తోంది. దీంతో ట్రాఫిక్ తరచూ నిలిచిపోతోంది. రోడ్డు ఇరువైపులా 75 అడుగులు విస్తరించాలని నిర్ణయించారు. 75 అడుగులు విస్తరించడానికి ప్రైవేట్ ఆస్తులకు పెద్దగా నష్టం జరగడం లేదు.మాత్రమే నష్టం జరుగుతుండగా అధికారులు ఇదివరకే నోటీసులు జారీ చేశారు. రోడ్డు వెడల్పు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ కాంట్రాక్టు కంపెనీ నిర్లక్ష్యం చేస్తోంది. భవిష్యత్తులో ఫ్లైఓవర్ పైన స్లాబులు వేసే సమయంలో మరింత ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉంది. విస్తరణకు రెండు చోట్ల లీగల్ సమస్యలు ఉన్నాయి. చెక్పోస్ట్ వద్ద యజమానులు, గుండ్ల పోచంపల్లి వద్ద ఐఓసి వారు కోర్టు స్టే తెచ్చుకోవడం వల్ల ఈ రెండు చోట్ల సర్వీస్ రోడ్డు వేయడానికి ఇబ్బంది ఎదురవుతుంది. మిగతా చోట్ల రోడ్డు వెడల్పు చూడండి అవకాశం ఉన్నప్పటికీ చేయడం లేదు.రోడ్డు విస్తరణ, పనులు మందకోడిగా సాగుతున్నాయి. పనుల్లో ఇలాగ జాప్యం జరిగితే మరో రెండేళ్లయిన పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. మేడ్చల్, కాళ్లకల్ మధ్యలో రోడ్డు విస్తరణ పనులు కూడా ముందుకు సాగడం లేదు. ఇక్కడ కొన్ని నెలలుగా పనులు నిలిచిపోయాయి. కాంటాక్ట్ కంపెనీకి బిల్లులు సరిగ్గా రానందున పనుల్లో జాప్యం జరుగుతున్నట్లు తెలిసింది.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయి. నిబంధనలు పాటించకుండా పనులు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కూడా లేదు. ఈ రోడ్డు మీద అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. పనులు తొందరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. రోడ్డుమీద గుంతలను పూడ్చి వేయించాలి.

## స్థానిక పోరుకు సైరన్

-మొదటిపేజీ తరువాయి

అర్బన్ జిల్లాలు మినహా) ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రకటించారు.

**మొత్తం ఐదు దశలు..**

స్థానిక ఎన్నికల ఒక్కో దశను 15 రోజుల్లోగా ముగించేలా చర్యలు చేపడుతున్నామని ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని చెప్పారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కార్యాలయంలో డీజీపీ జితేందర్, లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్ భగవత్,పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరందలతో కలిసి ఆమె స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 31 జిల్లాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీల ఖాళీల వివరాలతో కూడిన గెజిట్‌ను అధికారులు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో దశకు ఆయా తేదీలను బట్టి ఎక్కడికక్కడ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల చేస్తారని చెప్పారు. ఇవి జారీ అయిన రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. హైకోర్టు స్టే ఉత్తర్వులకారణంగా..14 ఎంపీటీసీ, 27 గ్రామపంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు జరపడం లేదన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలు, 25 గ్రామపంచాయతీలు, 230 వార్డులకు, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని కుర్మపల్లి, రామచంద్రాపూర్ పంచాయతీలు, వీటిలోని 16 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం లేదని కమిషనర్ తెలియజేశారు.

## ఆల్మట్టిపై సుప్రీంలో పోరాటం

-మొదటిపేజీ తరువాయి




ఎస్ఎల్‌బీసీ సొరంగం నిర్మాణ పనులు పునరుద్ధరించాలని ఆదేశించారు. కల్వకుర్తి, దేవాదుల ప్యాకేజీ%–%6 పనుల సవరణ అంచనాలతోపాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, ఖమ్మంలోని నీటిపారుదల శాఖ భూములకు సంబంధించిన ఫైళ్లను మంత్రివర్గ సమావేశం ముందు పెట్టేందుకు సిద్ధం చేయాలని చెప్పారు.

'కేటీఆర్ ఆల్మట్టి ప్రాజెక్టుపై పిచ్చిగా మాట్లాడుతున్నారు. రాజకీయ లబ్ధి కోసం అడ్డగోలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచొద్దని సుప్రీంకోర్టు స్టే అమల్లో ఉంది' అని ఉత్తమ్ అన్నారు. సుప్రీంకోర్టులో వాదనల కోసం సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించామని చెప్పారు.

**త్వరలో నీటి వినియోగ సంఘాలు**

క్రమపద్ధతిలో చెరువులు, కాల్వల నిర్వహణ కోసం స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నీటి వినియోగ సంఘాలను ఏర్పాటు చేయనున్నామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. తొలుత చెరువుల నిర్వహణకు వీటిని ఏర్పాటు చేసి క్రమంగా భారీ ప్రాజెక్టులకు విస్తరింపజేస్తామన్నారు. ప్రతి సంఘానికి సహాయకుడిగా లస్కర్‌తోపాటు కన్వీనర్‌గా నీటిపారుదల శాఖ అధికారిని నియమిస్తామన్నారు. జవాబుదారీతనంతో ముందస్తు చర్యలు తీసుకునే యంత్రాంగం ఉండి ఉంటే చాలా చెరువులకు గండ్లతో పాటు ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యాలను నిలువరించగలిగేవారమని ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో గుర్తించామన్నారు. నీటి వినియోగ సంఘాలతో ఈ కొరతను తీర్చడంతో పాటు సాగునీటి వనరుల నిర్వహణ బాధ్యతల్లో స్థానికులకు చోటు కల్పించనున్నాయన్నారు. రైతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడానికి తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి, సభ్యులను సంప్రదించి సంఘాలను నియమించాలనే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయన్నారు. చెరువులు మరమ్మతులకు నోచుకోకపోవడంతో వర్షాకాలంలో వాటికి గండ్లుపడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని రైతు కమిషన్ చెప్పిందన్నారు. ఇందుకోసం నీటి వినియోగ సంఘాలను ఏర్పాటు చేసి లస్కర్లతోపాటు ఇతర వనరులను కల్పించాలని విజ్ఞప్తి చేసిందన్నారు. చెరువులు, కాల్వలను పటిష్టంగా ఉంచడంలో రైతులకు నీటి వినియోగ సంఘాలు భరోసా కల్పిస్తాయని ఉత్తమ్ అన్నారు. కొత్త విధానంతో క్షేత్రస్థాయిలో బాధ్యతల పునరుద్ధరణతోపాటు గండ్లుపడకముందే నివారణ చర్యలు సాధ్యమవుతాయన్నారు. సాగునీటి వనరులకు తొలి రక్షణ కవచంగా సంఘాలు వ్యవహరిస్తూ అత్యవసర మరమ్మతుల అవసరం లేకుండా చర్యలు తీసుకుని పంటలను కాపాడతాయన్నారు.

## అదనంగా 23,973 పదవులు!

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అను కున్న విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ఆయా వర్గాలకు అధికారికంగా 24 వేల అదనపు స్థానిక పదవులు లభిస్తాయని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇంకా స్పష్టంగా తేలకపోయినప్పటికీ 23,973 పదవులు అదనంగా బీసీలకు దక్కుతాయని చెపుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తీసు కున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో క్షేత్రస్థాయి రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని పేర్కొంటున్నాయి. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జెడ్పీ చైర్మన్లు కలిపి సుమారు 55,624 మంది బీసీ నాయకులు ఆయా పదవుల్లో కూర్చుంటారని, ఈ సంఖ్య ఇంకా ఎక్కువ కూడా ఉండే అవకాశ ముందని అంటున్నాయి.

**5,350కి పైగా సర్పంచులు**

గ్రామ పాలనకు అధ్యక్షులుగా ఉండే సర్పంచులుగా ఈసారి 5,350 మంది బీసీ నేతలు ఎన్నిక కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,733 సర్పంచ్ పదవుల్లో బీసీలకు పెంచిన 42 శాతం రిజర్వేషన్లు అమలైతే ఈ మేరకు పదవులు దక్కనున్నాయి. గతంతో పోల్చుకుంటే 2,422 సర్పంచ్ పదవులు అధికంగా దక్కనున్నాయి. ఇక 1.12 లక్షలకు పైగా ఉన్న వార్డు సభ్యులకు గాను 47 వేలు, 5,749 ఎంపీటీసీ స్థానాల్లో 2,420 మంది బీసీలు ఎన్నిక కానున్నారు. అదే విధంగా చెరో 565 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాల్లో బీసీలకు గతం కంటే 101 స్థానాలు అధికంగా చెరో 238 స్థానాలు దక్కుతాయని అంచనా. ఇప్పటివరకు రాష్ట్రంలోని 8 జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలు బీసీలకు రిజర్వు కాగా, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం ఆ సంఖ్య 13కు పెరిగిన విషయం తెలిసిందే. ఇలా 31 జెడ్పీ చైర్మన్ పదవుల్లో బీసీలకు ఇప్పటికే 13 దక్కడం తెలిసిందే. కాగా గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఎన్నికల్లో రిజర్వేషన్ల శాతాన్ని 34 నుంచి 23కు తగ్గించడంతో పెద్ద ఎత్తున బీసీ నేతలు అధికారికంగా ప్రజాప్రతినిధులయ్యే అవకాశం కోల్పోయారు. ఇలా కోల్పోయిన వారు కనీసం 13,346 మంది ఉంటారని అంచనా. అయితే, ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలైతేనే బీసీలు కనీసం 50 వేల మంది స్థానిక ప్రజాప్రతినిధులు కానున్నారు. ఒకవేళ జనరల్ స్థానాల్లోనూ బీసీలను నిలబెడితే ఆ సంఖ్య మరింత పెరుగుతుంది. ఒకవేళ బీసీ రిజర్వేషన్లు అధికారికంగా అమలు కాకపోతే ఎలాగూ స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికలు జరుగుతాయని, అప్పుడు అన్ని పార్టీలు ఇప్పుడు ప్రభుత్వం ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారమే అభ్యర్థులను నిలబెడతాయనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. అయితే ఇది తప్పనిసరి కాకపోవడంతో..ఆయా పార్టీలు బీసీలకు ఇచ్చే అవకాశాన్ని బట్టి వారికి లభించే పదవుల సంఖ్య ఆధారపడి ఉండనుంది.

# కరూర్ తొక్కిసలాటలో 41కి చేరిన మరణాలు

చెన్నై

తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 41కి చేరింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో సుగుణ అనే మహిళ సోమవారం మృతి చెందింది. చికిత్స పొందుతున్న వారిలో మరొకరి పరిస్థితి విషమంగా ఉండగా, మిగిలిన వారు కోలుకుంటున్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ సోమవారం పరామర్శించారు. ఘటనపై విచారణ అధికారిగా ఉన్న డీఎస్పీ సెల్వరాజ్‌ను తప్పించి ఆయన స్థానంలో ఏడీఎస్పీ ప్రేమానంద్‌ను తమిళనాడు ప్రభుత్వం నియమించింది. సోమవారం ఎఫ్ఐఆర్‌లో విజయ్ ఆలస్యంగా రావడం, పోలీసులు విధించిన నిబంధనల్ని తుంగలో తొక్కడం, సభకు వచ్చిన జనం నీళ్లు, ఆహారం లేకపోవడం వల్ల నీరసించిపోతున్నారని, రద్దీ మరింత పెరిగితే ఊపిరి ఆడకపోవచ్చని తాము పదేపదే హెచ్చరించినా నిర్వాహకులు ఖాతరు చేయకపోవడంతోనే ఇంత పెద్ద ఘోరం జరిగినట్టు పేర్కొనడం గమనార్హం. ఇదిలావుండగా.. కరూర్ ఘటన గురించి సీఎం స్టాలిన్ వీడియో విడుదల చేస్తూ, జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ముమ్మందు ఇలాంటి ఘటనలు జరగకుండా రాజకీయ పార్టీలు, సంస్థలు, సంఘాల సమావేశాలకు కొత్త మార్గదర్శకాలను రూపకల్పన చేసి ప్రజల ప్రాణ రక్షణ దిశగా



నిబంధనలు కఠినం చేస్తామని స్టాలిన్ పేర్కొన్నారు.

**హైకోర్టును ఆశ్రయించిన నటుడు విజయ్**

తొక్కిసలాట ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనాన్ని సోమవారం ఆశ్రయించారు. ఆయన తరపున టీవీకే ఉప ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున తరపున న్యాయవాదులు సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేశారని, రాళ్లు రువ్వారని, పోలీసులు లాఠీచార్జి చేశారని పేర్కొంటూ స్థానిక డీఎంకే ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీపై సైతం అనుమానాలు వ్యక్తం చేస్తూ పలు అంశాలను పిటిషన్‌లో ప్రస్తావించారు. కేసును సీబీఐ విచారణకు అప్పగించాలని కోరారు. బాధితులను పరామర్శించడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని, గట్టి భద్రతకు ఆదేశించాలని కోరారు. అత్యవసరంగా విచారించాలని కోరినా.. అక్టోబరు 3వ తేదీన విచారించేందుకు ధర్మాసనం నిర్ణయించింది. తాజా ఘటన నేపథ్యంలో విజయ్ పార్టీ గుర్తింపు రద్దుకు ఆదేశించాలని కోరుతూ మధురైకు చెందిన న్యాయవాది సెల్వకుమార్ మరో పిటిషన్ దాఖలు చేశారు.

ఇదిలావుండగా.. చెన్నై శివారులోని పనయూరు నివాసంలో ఉండే విజయ్ సోమవారం హఠాత్తుగా నగరం నడ్డిబొడ్డున ఉన్న పట్టినంబాక్కం నివాసానికి మకాం మార్చారు. కరూర్ ఘటనపై విజయ్‌తో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఫోన్‌లో మాట్లాడారు. కాగా.. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు అత్యంత సన్నిహితుడైన ఆడిటర్ గురుమూర్తిని టీవీకే సంయుక్త కార్యదర్శి నిర్మల్‌కుమార్ నేతృత్వంలోని బృందం చెన్నైలో కలిసినట్టు సమాచారం. బీజేపీ ఎంపీ హేమమాలిని నేతృత్వంలో కరూర్ ఘటనపై విచారణకు బీజేపీ అధిష్టానం కమిటీని నియమించినట్టు తెలిసింది.

**ఉరేసుకున్న టీవీకే పార్టీ నేత**

కరూర్‌లో తమ పార్టీ నేత ప్రచారం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన విల్లుపురం జిల్లా వీరపట్టుకు చెందిన టీవీకే పార్టీ నాయకుడు అయ్యప్ప (26) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడు రాసిపెట్టిన లేఖ ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ఐసీయూలో భూమి!

భూమికి బాగా సుస్తీ చేసింది. అవనికి ఆధారంగా నిలుస్తున్న 9 పర్యావరణ వ్యవస్థల్లో ఏడింటి ఆరోగ్యం క్షీణించింది. శాస్త్రవేత్తల పరిభాషలో వీటిని 'ప్లానెటరీ బౌండరీస్' అంటారు. తాజాగా.. భూగ్రహంపై 70% భూభాగాన్ని ఆక్రమించటమే కాకుండా జీవావరణాన్ని కంటికి రెప్పలా కాపాడే సముద్రం కూడా అనారోగ్యం పాలైంది. సముద్ర జలాల ఆమ్లీకరణ హద్దుమీరి ప్రమాద ఘంటికలు మోగించటం ఇదే మొదటిసారి! అయినప్పటికీ, ఇంకా ఆశ మిగిలి ఉందని, ఇప్పటికైనా మానవాళి మేలుకోవాలని 'ప్లానెటరీ హెల్త్ చెక్ 2025' తాజా నివేదిక హెచ్చరిస్తోంది.

భూమి ఒక రోగి అయితే, అది ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పడి ఉండేదని పోట్స్‌డ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఫర్ క్లైమేట్ ఇంపాక్ట్ రీసెర్చ్ (పీఐకే) వెలువరించిన 'ప్లానెట్ హెల్త్ చెక్ 2025' నివేదిక చెబుతోంది. జర్మనీ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ.. భూ ఆరోగ్య స్థితిగతులపై అధ్యయనంలో చురుగ్గా పనిచేస్తోంది. పరిశోధకులు గుర్తించిన తొమ్మిది పర్యావరణ సరిహద్దుల్లో మూడు ప్రమాదకర హద్దును దాటాయని 2009లో తొలుత గుర్తించారు. వీటి సంఖ్య 2023 నాటికి ఆరుకు, ప్రస్తుతం 9కి పెరిగింది. శాస్త్రవేత్తలు భూమి ఆరోగ్యాన్ని.. దాని ఉత్పాదకత, మానవులు వాడుకున్న తర్వాత మిగిలిన శక్తి అనే 2 సూచికలను ఉపయోగించి కొలుస్తారు.

**1 వాతావరణ మార్పు**

వాతావరణంలో కార్బన్‌డయాక్సైడ్ (సీఓ2) 350 పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) స్థాయిలో ఉంటే మంచిది. కాని ఇది 423కి పెరిగింది. 450కి చేరితే మరింత ప్రమాదకరం. ఈ కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగి, విపత్తులు తీవ్రమవుతున్నాయి.

2 జీవావరణ సమగ్రతలో మార్పు

మనం చేసే పనులు జీవావరణ సమగ్రతపై ఒత్తిడి పెంచుతున్నాయి. ప్రకృతిలో ఉన్న శక్తిలో 10 శాతాన్ని మనుషులు వాడుకుంటే ప్రకృతి తిరిగి దాన్ని పూడ్చుకొని తెప్పరిల్లుతుంది. కానీ, మనం 30% వాడేసుకుంటున్నాం. వ్యవసాయం, పశువుల పెంపకం, నగరీకరణ, పరిశ్రమల కోసం భూమి సహజ స్థితిని విపరీతంగా మార్చటం వల్ల.. జీవవైవిధ్యం ప్రమాదకర స్థాయిలో అంతరిస్తోంది.

**3 భూ వ్యవస్థ మార్పు**

అడవులు భూగోళంపై వాతావరణాన్ని స్థిరంగా ఉంచటంలో కీలకపాత్ర పోషిస్తాయి. అసాధారణంగా అడవులు నరికివేసి భూమిని చిన్నాభిన్నం చేస్తున్నాం. వ్యవసాయం, నగరీకరణ, పశుపోషణ కోసం తీవ్రస్థాయిలో భూ వినియోగ సహజ స్థితిని మార్చటం సమస్యగా మారింది. 2000%-%2018 మధ్యలో 90% అడవుల నరికివేత వ్యవసాయం (52%), పశుపోషణ (38%) కోసమే జరిగింది. ప్రపంచ భూభాగంలో అడవులు 75% ఉంటే మేలు. అయితే, ఇప్పుడు 59 శాతానికి తగ్గిపోయాయి.

**4 మంచినీటి మార్పు**

పరిమితి దాటిని మంచి నీటి వినియోగం జల చక్రాన్ని దెబ్బతీస్తోంది. నదుల్లో పారే నీటిని 12.9% వాడుకుంటే పర్వాలేదు. కానీ, ఇప్పుడు 22.6% వాడుతున్నాం. భూగర్భ జలాలను 12.4% వాడుకుంటే పర్వాలేదు.మనం 22% వినియోగిస్తున్నాం.

**5 జీవ భౌతిక రసాయన మార్పులు**

రసాయనిక ఎరువులను పంటలు ఉపయోగించుకునేది తక్కువ.. నీటిని, భూమిని కలుషితం చేసేదే ఎక్కువ. ఇవి చివరికి సముద్ర జలాల్లోకీ చేరి పర్యావరణ వ్యవస్థలను కూడా అస్తవ్యస్తం చేస్తున్నాయి. భాస్వరం ఎరువులను ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 62 లక్షల టన్నులు వాడితే పర్వాలేదు. కానీ, 11 కోట్ల టన్నులు వాడుతున్నాం. నత్రజని ఎరువును ఏటా 6.2 కోట్ల టన్నులు వాడితే పర్వాలేదు. కానీ, 8.2 కోట్ల టన్నులు వాడుతున్నాం. ఇతర ఆరు రకాల సరిహద్దులను కూడా ఈ ఎరువులు ప్రభావితం చేస్తున్నాయి.

**6 సముద్రాల ఆమ్లీకరణ**

వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్‌డయాక్సైడ్‌లో చాలా వరకు సముద్రాలే పీల్చుకుంటాయి. దీనివల్ల సముద్ర జలాల్లో ఆమ్లగుణం పెరిగిపోతుంది. ఇది ఒక స్థాయికి మించితే సముద్ర జీవ వ్యవస్థలకు ప్రమాదం. ఫలితంగా సీఓ2ను పీల్చుకునే శక్తి సముద్రాలకు తగ్గిపోతుంది. దీంతో భూగోళం మరింత వేడెక్కుతుంది.

**7 వాయు కాలుష్యం**

గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు చర్యలు తీసుకోవటం వల్ల ఈ కాలుష్యం తగ్గుముఖం పట్టింది. 9 సరిహద్దుల్లో సురక్షిత స్థాయిలో ఉన్న రెండింటిలో ఇదొకటి.

**8 ఓజోన్ పొర**

సౌర వ్యవస్థ నుంచి అతినీలలోహిత కిరణాలను భూమిపైకి రాకుండా వడకట్టేది ఆకాశంలోని ఓజోన్ పొర. గతంలో ఇది క్షీణించడంతో ప్రపంచ దేశాలు చర్యలు తీసుకున్నాయి. దీంతో ఓజోన్ పొర మందం ఇటీవల పెరుగుతోంది. తొమ్మిదింటిలో సురక్షిత స్థాయిలో ఉన్న రెండోది ఇదే.

**9 నావల్ ఎంటిటీస్**

మనుషులు తయారుచేసిన రసాయనాలు, ప్లాస్టిక్‌లు.. వీటి కిందికి వస్తాయి. సూక్ష్మ ప్లాస్టిక్ పదార్థాలు సముద్ర జంతువుల్లోకి, మన దేహాల్లోకి చేరి చేటు చేస్తున్నాయి. అయితే, వీటి ముప్పు ఎంత అనేది అంచనా వేయాల్సి ఉంది.

# రాహుల్ ప్రాణాలకు ముప్పు

న్యూఢిల్లీ

ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హెూంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఆ లేఖలో కేసీ వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రింటు మహదేవ్ కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీపై హత్యా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మహదేవ్ బీజేపీ ప్రతినిధి అని, ఒక మలయాళ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఈ విధమైన వ్యాఖ్యలు చేశారన్నారు. రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ?ప్రకటన చేశారని, ఇది ఎంతమాత్రం నోరు జారడం కాదని, పొరపాటు, అతిశయోక్తి అంతకన్నా కాదన్నారు. ఇది ప్రతిపక్ష నేత, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులలో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపని వేణుగోపాల్ పేర్కొన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడటం చూస్తుంటే రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి ఇవ్వవలసిన ప్రాథమిక భద్రతా



హామీలకు భంగం వాటిల్లినట్లు అవుతుందని వేణుగోపాల్ అన్నారు. కాగా రాహుల్ గాంధీ భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇటీవల రాహుల్ గాంధీ భద్రతకు ముప్పు ఉందని హెూంశాఖకు పలు లేఖలు రాసిందని వేణుగోపాల్ గుర్తు చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన ఒక లేఖ అనుమానాస్పద పరిస్థితుల్లో మీడియాకు లీక్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీని తమ హక్కుల పరిరక్షకునిగా భావిస్తున్న లక్షలాది మంది భారతీయులు ఆయనకు ప్రాణహాని ఉందని తెలిసి, తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, అందుకే దీనిపై హెూంశాఖ త్వరగా, నిర్ణయాత్మకంగా, బహిరంగంగా చర్య తీసుకోవడంలో విఫలమైతే, ఈ చర్యకు సహకరించినట్లు అవుతుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన పొదుపు

న్యూఢిల్లీ

వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) విషయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను ప్రధాని మోదీ సమర్థించుకున్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ 'ప్రగల్భాలు పలికేవారి' (బయాన్ బహదూర్) మాటలకేమిగానీ జీఎస్టీ తగ్గింపు కారణంగా ప్రజలకు సొమ్ము ఆదా అయిందని చెప్పారు. యూపీఏ పాలనతో పోల్చినప్పుడు సంవత్సరానికి రూ.లక్ష వ్యయం చేసే కుటుంబం ప్రస్తుతం రూ.20వేలను మిగుల్చుకోగలుగుతోందని చెప్పారు. సోమవారం ప్రధాని మోదీ ఇక్కడ బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ జీఎస్టీ తగ్గింపుతో పాటు ఆదాయపు పన్నులో మినహాయింపులు ఇచ్చిన కారణంగా ప్రతియేటా ఒక్కో కుటుంబానికి రూ.2.5 లక్షల మేర ఆదా అవుతోందని తెలిపారు. ఈ సంస్కరణలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రచారం చేయాలని కార్యకర్తలను కోరారు.

# ఆ పాపం విజయ్‌దే!

చెన్నై/న్యూఢిల్లీ

తమిళనాడులోని కరూర్ జిల్లాలో ఈ నెల 27న నిర్వహించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. టీవీకే అధ్యక్షుడు, ఇళయ దళపతి విజయ్‌ను తప్పుబట్టారు. ఈ ర్యాలీకి విజయ్ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యంగా వచ్చారని, అనుమతి లేకుండా రోడ్ షో నిర్వహించారని పేర్కొన్నారు. టీవీకే జిల్లా కార్యదర్శి మథియాళగన్.. 10 వేల మందికి మాత్రమే అనుమతి తీసుకున్నారని.. కానీ, 25వేల మందికి పైగా ర్యాలీకి వచ్చారని పేర్కొన్నారు. జనసమూహాన్ని పోగేయడానికే.. ఉద్దేశ పూర్వకంగా విజయ్ ఆలస్యం చేశారని తెలిపారు. "నిర్ణీత సమయం కంటే 4 గంటల పాటు విజయ్ ఆలస్యంగా వచ్చారు. జనాలు భారీగా వచ్చారని రాజకీయంగా ప్రకటించుకునేందుకే ఇలా చేశారు. అప్పటికే వేలాదిగా చేరుకున్న ప్రజలు ఎండలో నిలబడి అలసిపోయారు. ఈ కారణంగానే తొక్కిసలాటలో 11 మంది అక్కడే చనిపోయారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. "వాస్తవానికి కరూర్ జిల్లా సరిహద్దుకు విజయ్ సాయంత్రం 4.45 గంటలకే చేరుకున్నారు. కానీ, అక్కడి నుంచి ఆయన కదలికలు ఆలస్యం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా రోడ్ షో నిర్వహించారు. రాత్రి 7 గంటలకు వేలుసామిపురానికి చేరుకున్నారు. కానీ, అప్పటికే నియంత్రించలేని స్థాయిలో జనాన్ని సమీకరించారు. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసు అధికారులు.. పరిస్థితి తీవ్రంగా మారిందని, ప్రజలకు ఊపిరాడే పరిస్థితి కూడా ఉండకపోవచ్చని మథియాళగన్‌ను హెచ్చరించారు. కానీ, ఆయన పట్టించుకోలేదు. చాలా మంది ప్రజలు విజయ్‌ను చూసేందుకు సమీపంలోని చెట్లెక్కారు. మరికొందరు రోడ్డు పక్కన ఉన్న నిర్మాణాల పైకప్పులపైకి ఎక్కారు. దీంతో వారి బరువుతో అవి కుప్పకూలాయి. వాటి కింద ఉన్నవారు ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయారు. ఒకదశలో టీవీకే నేతలు విద్యుత్ సరఫరాను కూడా ఆపేయమన్నారు." అని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. దీనిలో టీవీకే జిల్లా కార్యదర్శి మథియాళగన్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుషి ఆనంద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను చేర్చారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ సభ్యురాలు జస్టిస్ అరుణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలుసుకుని వివరాలు సేకరించారు. అదేవిధంగా ఘటన జరిగిన ప్రాంతంలోనూ పర్యటించి స్థానికులతో మాట్లాడారు.

**విద్యుత్‌కోత విధించాలని టీవీకే కోరింది!**

కరూర్‌లో విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో స్టాలిన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విద్యుత్ సరఫరా నిలిపివేసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యుత్ బోర్డు ఖండించింది. విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపేయాలని టీవీకే నిర్వాహకులు లేఖ ఇచ్చారని, అయితే ఆ వినతిని తాము తిరస్కరించామని బోర్డు అధికారులు తెలిపారు. ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు. కాగా, తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 41కి పెరిగింది. కరూర్ ప్రభుత్వాసుపత్రిలో ఓ మహిళ(61) సోమవారం కన్నుమూశారు. ప్రస్తుతం 11మంది ఐసీయూలో చికిత్స పొందుతుండగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, కరూర్ తొక్కిసలాట ఘటనపై బీజేపీ.. ఎనిమిది మంది ఎన్డీయే ఎంపీలతో కూడిన నిజనిర్ధారణ కమిటీని నియమించింది. ఈ బృందం కరూర్‌కు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించనుంది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను విశ్లేషించి నివేదికను నడ్డాకు సమర్పించనుంది.

**సెలవుల తర్వాతే విచారణ: హైకోర్టు**

కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలంటూ టీవీకే దాఖలుచేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టేందుకు హైకోర్టు మదురై ధర్మాసనం నిరాకరించింది. తొక్కిసలాటలో డీఎంకే కుట్ర ఉందని టీవీకే తన పిటిషన్‌లో ఆరోపించింది. ఈ నేపథ్యంలో దీనిపై సీబీఐ దర్యాప్తు చేయించాలని కోరింది. అయితే, ప్రస్తుతం దసరా సెలవులు కావడంతో ఆ తర్వాతే పిటిషన్‌పై విచారణ చేపడతామని కోర్టు తెలిపింది.

**ఎవరినీ తప్పుబట్టలేం: నిర్మల**

కరూర్ దుర్ఘటనలో ఎవరినీ తప్పుబట్టలేమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సోమవారం కరూర్ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను కలిసి ఓదార్చారు. అనంతరం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధాని సూచనల మేరకు తాము కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగా బాధితులను పరామర్శించేందుకు వచ్చామని తెలిపారు. నిర్మల వెంట కేంద్ర మంత్రి మురుగన్ తదితరులు ఉన్నారు. కాగా, ఈ ఘటనపై సీఎం స్టాలిన్ సోమవారం మరోమారు స్పందించారు. ఏ పార్టీ నాయకుడైనా తన కార్యకర్తలు, ప్రజలు మరణించాలని కోరుకోరని, ఘటనపై తప్పుడు ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి చెరువూ నిండాలి

అమరావతి

రాష్ట్రంలో ప్రతి చెరువూ నిండాలని.. ఏపీ కరువు రహితం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిలషించారు. వరదలపై సోమవారం ఉండవల్లి నివాసం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు మరో ఆరు నెలలు మాత్రమే కురుస్తాయని కలెక్టర్లకు వివరించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం రిజర్వాయర్లన్నీ జలకళ సంతరించుకున్నాయని చెప్పారు. వర్షాలు కురుస్తున్నప్పుడే చెరువులు, రిజర్వాయర్లను గరిష్ఠస్థాయిలో నింపాలని జల వనరుల శాఖను, కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లోని చెరువులన్నింటినీ అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రమంతా భూగర్భజలాల మట్టాలు పెరగాలని.. కరువనేదే లేకుండా చేయాలని తెలిపారు. రాయలసీమ చెరువుల్లో ఇంకా 9 టీఎంసీల నీటిని నింపాల్సి ఉందన్నారు. రోజూ కృష్ణా, గోదావరి జలాలు లక్షల క్యూసెక్కుల్లో సముద్రంలో కలసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కేవలం 200 టీఎంసీల కోసం పోరాడాల్సి వస్తోందంటూ పరోక్షంగా పోలవరం-బనకచర్ల పథకానికి తెలంగాణ అడ్డు చెప్పడాన్ని ప్రస్తావించారు. నీటి భద్రత పెంచడానికి గతంలో అన్నా హజారే, రాజేంద్రసింగ్ వంటి వారితో కలసి భూగర్భజలాలు పెంచేందుకు చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 907 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాయలసీమలో ఇంకా 17 శాతం మేర మేజర్ రిజర్వాయర్లు, 22 శాతం మీడియం రిజర్వాయర్లను నింపాల్సి ఉందన్నారు. సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పైరసీని పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ :** ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇండస్ట్రీని పైరసీ భూతం వెంటాడుతూనే ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే హై క్వాలిటీతో ఆన్ లైన్‌లో మూవీస్ లింక్స్ వచ్చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పైరసీపై ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు. ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ముఠా సభ్యులు తెలుగు, హిందీ, తమిళం సహా అనేక భాషల సినిమాలను రిలీజ్ అయిన రోజే థియేటర్లలో రికార్డు చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ఈ పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.22 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... 'ఈ పైరసీ గ్యాంగ్ చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. ముఠా సభ్యులు చాలా కాలంగా సినిమాలను సీక్రెట్‌గా థియేటర్లలో హిడెన్ కెమెరా ద్వారా రికార్డ్ చేసి వాటిని టెలిగ్రామ్, ప్రోటాన్ మెయిల్ వంటి ప్లాట్ ఫామ్స్‌లో అప్‌లోడ్ చేసే వారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాల వారే. వారి నుంచి ల్యాప్‌టాప్స్, హార్డ్ డిస్కులు, ఇంటర్నెట్ డివైస్‌లు, ఇతర సాంకేతిక సామగ్రి స్వాధీనం చేసుకున్నాం.' అని చెప్పారు. గత 18 నెలల్లో ఈ నెట్వర్క్ 40కి పైగా తెలుగు సినిమాలను లీక్ చేసినట్లు చెప్పారు పోలీసులు. 'థియేటర్‌లో రిలీజ్ కాగానే అవి అక్రమ వెబ్ సైట్లలోకి అందుబాటులోకి వచ్చేవి. ఈ ముఠా అంతర్జాతీయ పైరసీ ప్లాట్ ఫాంలతో '1జీఎతిశ్రీఓఎ' వంటి వెబ్‌సైట్లతో కూడా సంబంధం కలిగి ఉంది. వారి క్రిప్టో వాలెట్ ట్రాన్సాక్షన్స్ ట్రాక్ చేసి లొకేషన్‌ను ట్రేస్ చేశాం.' అని వెల్లడించారు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ వీడియో పైరసీ సెల్ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే, 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' సినిమా పైరసీపైనా గతంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. జులై 3న వనస్థలిపురానికి చెందిన కిరణ్‌ను అరెస్ట్ చేసి విచారించగా.. ఈ పైరసీ ముఠా దుబాయ్, నెదర్లాండ్, మయన్మార్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఈటీవీ విన్ కంటెంట్ పైరసీ చేసి అమ్ముకున్న మరో నిందితుడిని సైతం అరెస్ట్ చేశారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను క్రాక్ చేసి... ఏజెంట్లకు రికార్డ్ కెమెరాలు అందజేసి రహస్యంగా ఎలా రికార్డ్ చేయాలో నేర్పిస్తున్నారు. అలాగే, వారికి టికెట్స్ బుక్ చేసి థియేటర్లలోనూ రికార్డు చేయిస్తున్నారు. చొక్కా జేబులు, పాప్ కార్న్ డబ్బా, కోక్ టిన్లలో కెమెరాలు పెట్టి మూవీ షూట్ చేస్తున్నారు. ఏజెంట్లకు కూడా క్రిప్టో కరెన్సీ రూపంలోనే కమిషన్ అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా అరెస్ట్ కావడం సినీ పరిశ్రమకు గుడ్ న్యూస్ అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధి అన్నారు. 'కేవలం 2024లోనే పైరసీ వల్ల రూ.3,700 కోట్లు నష్టపోయాం. ఈ గుంపు సౌత్ ఇండియన్ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపుతూనే ఉంది.' అని చెప్పారు. మూవీ పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిందితులకు ఏడేళ్ల జైలు, జరిమానా విధిస్తామని అన్నారు.




# ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలి

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి :** ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారంధర్మపురి మండలంలోని వివిధ గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు సుమారు 5 వందల మంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని చేస్తున్న అభివృద్ధి కి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. ఎన్నికల్లో గెలిచిన ఓడిన ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందని,పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అర్హతను బట్టి సముచిత స్థానాన్ని కల్పిస్తామని,రాష్ట్ర ముఖ్యమంత్రి నా పైన నమ్మకం ఉంచి నలుగు శాఖల బాధ్యతలు నా పైన ఉంచడమే కాకుండా నల్గొండ జిల్లాకు ఇంచార్జిగా నాకు బాధ్య తలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒక దళిత నాయకుడిని ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కన కూర్చునే అవకాశం నాకు దక్కిందని,తన గెలుపు కొరకు పార్టీ నాయకులు ఏ విధంగా కష్టపడ్డారో మీ మీ గ్రామ ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచుల గెలుపు కొరకు అదే విధంగా కార్యకర్తలు కష్టపడాలని కొని యాడారు. ఈ పోలీసు బందోబస్తులు,ఆడంబరాలు శాశ్వతం కాదని కార్యకర్తల ప్రేమ అభిమానాలే శాశ్వతమని,కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బొల్లిగూడెం బస్తీలో ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవాలు

**హైదరాబాద్ :** ;రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) బోడుప్పల్ మునిసిపాలిటి పరిధి లోని చెంగిచెర్ల నగరంలోని బొల్లిగూడెం బస్తీ పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీలో ఛత్రపతి శివాజీ శాఖ ఆధ్వర్యంలో, సంఘం స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, విజయదశమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో 22 మంది మహిళలు, బాలికలు మరియు 75 మంది పురుషులు పాల్గొనడం విశేషం. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా మోతీలాల్ (డిప్యూటీ స్థపతి, వైటీడీఏ), ముఖ్య వక్తగా పి. రాము యాదవ్ (ఉప్పల్ భాగ్ ఐటీ మిలన్ ప్రముఖ్) హాజరయ్యారు. అలాగే చెంగిచెర్ల నగర సంఘచాలక్ శ్రీ శివతేజ , లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి ,సూరజ్ నగర్ కాలని చేర్మెన్ డాక్టర్ మహేశుని లక్ష్మయ్య నేత, చంగిచర్ల సంఘ్ చాల్ శివ తేజ, బొల్లిగూడెం బస్తీ ప్రముఖ్ రుకుం కుమార్ కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా పి. రాము యాదవ్ మాట్లాడుతూ విజయదశమి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఇది సంప్రదాయ విలువలను కాపాడటమే కాక సమాజంలో ధైర్యం, సంకల్పబలం పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. అలాగే సంఘం నిర్దేశించిన పంచ పరివర్తన ? సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ జాగరణ, పౌర బాధ్యతలు గురించి విశదీకరించారు. సంఘం ప్రారంభమైనప్పటి నుండి సమాజ పరివర్తన కోసం చేస్తున్న కృషిని గుర్తు చేస్తూ, ఈ 100వ వార్షికోత్సవ వేడుకలు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన అన్నారు. సమాజంలో స్థిరమైన మార్పు కోసం ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విజయదశమి ఉత్సవం సంఘం శతాబ్ది ఉత్సవాలలో ఒక మైలురాయిగా నిలిచి, సమాజంలో ఐక్యత, చైతన్యం మరియు సాంస్కృతిక పరిరక్షణకు తోడ్పడుతున్నన్నారు.



## కదం తొక్కిన ఆదివాసులు

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలంలో ఆదివాసీలు కదం తోక్కారు..లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చలో భద్రాచలం పేరిట పిలుపునిచ్చిన ఆదివాసి జేఏసీ సంఘాలు ఆ మేరకు ఈరోజు ధర్మం యుద్ధం పేరిట భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు..ఐతే ఈ సభకు అంచనాలకు మించి ఆదివాసీలు హాజరవడంతో సభా ప్రా?ంగణం కిక్కిరిసిపోయింది..సుమారు 50 వేలకు పైచిలుకు ఆదివాసికి చెంధిన 9 తెగల ప్రజలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చారు. భద్రాచలం చెరుకున్న ఆదివాసీలు ముందుగా గిరిజన సాంప్రధాయ నృత్యాలతో బ్రిడ్జి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సభను ప్రారంభించారు..పెద్దయెత్తున ఆదివాసీలు పోలోగొన్న ఈ కార్యక్రమంలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే వందల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు భద్రాద్రి పోలీసులు.. ధర్మ యుద్ధం నిర్వహించిన సభకు హాజరైన ఆదివాసీ సంఘాల నాయకులు మరియు అధివాసి మాజీ ఎమ్మెల్యేలు పోల్గొని వారు మాట్లాడుతు......ప్రస్థుతం ఎస్ టి రిజర్వేషన్లు పొందుతున్న బంజారా, లంబాడా, సుగాలీ వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని...వీరు గిరిజనులు కాదని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వలస వచ్చి ఇక్కడి అసలైన గిరిజనుల హక్కులను కొల్లగొట్టారని ఆరోపిం చారు. అంతకు ముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఏపీ ప్రాంతం లో ఎస్టీలుగా గుర్తించారని తెలిపారు. కానీ హైదరాబాద్ స్టేట్లో కాదని స్పష్టం చేశారు. తర్వాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ మూడు వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చిందని వివరించారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ, ఏపీలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినందున తెలంగాణలోని బంజారా, లంబాడా, సుగాలీలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. చట్టబద్ధత లేకుండా తమకి రావాల్సిన హక్కులను పొందుతున్న లంబాడి సోదరులు మాపై ఆదిపత్యానికి తెరలేపారని.. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే తమ ఉద్యమం వువ్వేత్తునా కోనసాగుతోంధని,మీకు అంటగాకే కొంతమంది రాజకీయ నాయకులు కుట్రలకి పాల్పడితే భవిష్యత్ లో మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు..

## పురానిపేట్ మహిళా భవన్ కు మరమ్మతుల నిధులు మంజూరు చేయించిన ముత్యాల సునీల్ కుమార్

కాంగ్రెస్ పార్టీ నాయకులు దైడి సురేష్



**అక్షర రేఖ న్యూస్ (సెప్టెంబర్ 28 నిజామాబాద్ ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని ఈరోజు ఉదయం 8గంటలకు పురనిపెట్ గ్రామంలో 1.5 లక్షలు మహిళా సమాఖ్య భవనం కు మరమ్మత్తుల కొరకై నిధుల నుండి మంజూరు చేయడం జరిగింది. ఇట్టి పనులకు గ్రామా మహిళా సంఘ అధ్యక్షురాలు చే భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సీసీ నరేష్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భోదిరే స్వామి,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, భీంగల్ పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కోరేడి.రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాగేంద్ర, మహిళ అధ్యక్షురాలు కల్పన,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీరం అను సాగర్, దైడి.సురేష్, శివ క్రాంతి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట.గణేష్, అబ్దుల్.కలిమ్, తోట.హరీష్, మల్లెల జనార్దన్, ఒడ్డెమ్ రాజేశ్వర్, స్వామి, రమేష్, కొరాడి,సుధాకర్, మురారి, కోరడి.లింబాద్రి, నల్లూరి శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల, పల్లవి,కార్యదర్శులు మొండి ప్రేమ, వి ఏ ఓ కృష్ణ సాగర్, గ్రామ మహిళ సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేల్పూర్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న

మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు





**అక్షర రేఖ న్యూస్ (సెప్టెంబర్ 29 నిజామాబాద్ ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ఈసందర్భంగా బాల్కొండ నియోజకవర్గం ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాదినేని రాధాకృష్ణ మృతదేహానికి ఘన నివాళి అర్పించిన

మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు



బోనకల్ అక్షర రేఖ మండల కేంద్రంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన మాదినేని రాధాకృష్ణ మృతి పట్ల గోవిందాపురం ఎల్ గ్రామంలో విషాద చాయలు అల్లుకున్నయ్ విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు మాదినేని రాధాకృష్ణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భౌతిక దేహానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. మాదినేని రాధాకృష్ణ హైదరాబాద్ నాంపల్లి కోర్టులో సివిల్ జడ్జ్ గా విధులను నిర్వహిస్తున్నారని వారి కుమారుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు స్వామి దాసు బాలకృష్ణ పుల్లయ్య మనోజ్ కుమార్ మస్తాన్ సుందర్ రావు నరసింహారావు వీరయ్య వెంకటేశ్వర్లు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## త్రిశక్తి అమ్మ ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు

**కోరుట్ల :** తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు,సామూహిక అక్షరా భ్యాసాలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయనీలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ – తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులలతో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రీవెన్స్ డే : బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com